## ఆళ్లగడ్డ ఎమ్మెల్యేను కలిసిన శిరివెళ్ళ మండల నాయకులు

### - శిరివెళ్ల మండల అభివృద్ధికి కృషి చేయాలని వినతి

శిరివెళ్లఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియరెడ్డి, భూమా విఖ్యాత్ రెడ్డి, భార్గవ్ రామ్ లను శిరివెళ్ల మండల నాయకులు బుధవారం కలిశారు. బొకే అందజేసి శుభాకంక్షలు తెలియజేశారు. కలిసిన వారిలో శిరివెళ్ల మండల నాయకులు శ్రీకాంత్ రెడ్డి వీర రెడ్డి పల్లె టిడిపి నాయకులు కొండమడుగుల శ్రీనివాసరెడ్డి, ఇతర నాయకులు తదితరులు ఉన్నారు. శిరివెళ్ల మండల, గ్రామ అభివృద్ధి పై చర్చించారు. అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే కు విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే శిరివెళ్ల మండల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తోట శ్రీనివాసులు, అప్రి రెడ్డి, కృష్ణారెడ్డి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

పెరుమాళ్ళ వర ప్రసాద్

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

కర్నూలు సంపుటి : 04 సంచిక : 60 శనివారం 29-06-2024 పేజీలు :04 వెల:రూ. 2.00

# ఉభయ సభలను కుదిపేస్తోన్న నీట్




న్యూఢిల్లీ,జూన్28 :నీట్ పేపర్ లీక్ అంశం ఉభయ సభలను కుదిపేస్తోంది. దీనిపై చర్చ జరపాలని విపక్ష కూటమి సభ్యులు డిమాండ్ చేయడంతో శుక్రవారం లోక్‌సభ, రాజ్యసభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో విపక్షాల ఆందోళనలతో దిగువ సభ సోమవారానికి వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు ఉభయ సభలు ప్రారంభం కాగానే రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని కేంద్రం ప్రవేశపెట్టింది. ఈ చర్చను లోక్‌సభలో స్పీకర్ ప్రారంభించిన వెంటనే.. విపక్షాలు సభలో నీట్ అంశాన్ని లేవనెత్తాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చను నిలిపివేసి.. నీట్ పరీక్షపై ఇచ్చిన వాయిదా తీర్మానంపై చర్చించాలని పట్టుబట్టాయి. నీట్ పరీక్ష గురించి సభలో చర్చించాలని రాహుల్ డిమాండ్ చేశారు. ఇరు వైపుల నుంచి విద్యార్థులకు

### లోక్‌సభ సోమవారానికి వాయిదా

సందేశం ఇవ్వాలని ఆశిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం వైపు నుంచి, విపక్షాల వైపు నుంచి నీట్ పరీక్ష గురించి విద్యార్థులకు తెలియజేస్తామని రాహుల్ అన్నారు. నీట్‌పై ప్రత్యేక చర్చ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.అందుకు స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం చేపట్టడానికి ముందు ఎటువంటి వాయిదా తీర్మానాలను స్వీకరించరు అని తెలిపారు. కానీ విపక్ష ఎంపీలు మాత్రం తమ పట్టువీడలేదు. నీట్‌పై చర్చ చేపట్టాలంటూ నినాదాలు చేయడంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో సభను 12 గంటల వరకు స్పీకర్ వాయిదా వేశారు. ఆ తర్వాత తిరిగి సభ ప్రారంభమైనప్పటికీ ఎలాంటి మార్పు లేదు. ప్రతిపక్షాల నిరసనల నేపథ్యంలో సభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు.మరోవైపు ఎగువ సభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. రాజ్యసభలో నీట్ అంశంపై చర్చకు విపక్షాలు పట్టుబడుతూ నినాదాలు చేశారు. పేపర్ లీకేజీపై ఖర్గే ఆరోపణలు చేశారు. దీంతో సభలో గందరగోళం ఏర్పడింది. ఈ నేపథ్యంలో చైర్మెన్ జగదీప్ ధన్‌కర్ సభను 12 గంటల వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత సభ ప్రారంభమైనప్పటికీ విపక్ష సభ్యులు ఆందోళన కొనసాగించాయి. అయినప్పటికీ చైర్మన్ ధన్‌కర్ సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను చేపట్టారు. సభ్యులు ఆందోళన కొనసాగిస్తుండటంతో సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు.

# 'గత ప్రభుత్వం నిర్వాకం వల్లే పోలవరానికి తీవ్ర నష్టం జరిగింది'.. సీఎం చంద్రబాబు.

అమరావతి, జూన్ 28: పోలవరం ప్రాజెక్టుపై ఏపీ సీఎం చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేశారు. గత 5ఏళ్ళు రాష్ట్రం ఏ విధంగా నష్టపోయిందో ప్రజల్లో చర్చ జరగాలన్నారు.రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని గుర్తించారు కాబట్టే ఇంత అఖండ విజయం అందించామన్నారు. అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు శ్వేత పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గత ప్రభుత్వ పాలనపై విమర్శలు ఎక్కుపెట్టారు. వివిధ అంశాలపై వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్రానికి ఎంత నష్టం జరిగిందో వివరించాలని ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. పోలవరం పట్ల జాతి క్షమించరాని నేరానికి




పాల్పడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఓ శాపంలా మారారని విమర్శించారు. వృధాగా సముద్రంలో కలిసే 3వేల టీఎంసీల నీటిని ఒడిసిపట్టుకుని కరవు రహిత రాష్ట్రంగా మార్చే ప్రాజెక్టు పోలవరం అని వివరించారు. 2014 -19 తమ ప్రభుత్వ హయాంలో 31సార్లు క్షేత్రస్థాయి పర్యటనలు, 104సమీక్షలతో పోలవరం ప్రాజెక్టును పరుగులెత్తించి 72శాతం పూర్తి చేశామని పేర్కొన్నారు.డయాఫ్రమ్ వాల్?ను రూ.436కోట్లతో పూర్తి చేస్తే.. ఇప్పుడు మరమ్మతులకు రూ.447కోట్లు ఖర్చయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. ఇది కేవలం గత పాలకుల నిర్లక్ష్యంగా చెప్పారు. కొత్త డయాఫ్రమ్ వాల్ కట్టాలంటే ఇప్పుడు అదనంగా రూ. 990కోట్లు ఖర్చవుతుందని వెల్లడించారు. 2019 జూన్ నుంచి ఏజెన్సీ లు తొలగించి పోలవరం పనులు నిలుపుదల చేశారన్నారు. డయాఫ్రమ్ వాల్ దెబ్బతిన్న విషయం 2ఏళ్ల తర్వాత కానీ గుర్తించలేదని ఆరోపించారు. ప్రాజెక్టును సర్వనాశనం చేసేందుకు వైఎస్ జగన్ అహంతో చేసిన దుస్సాహసమే పోలవరం వినాశనం అని దుయ్యబట్టారు. వైఎస్ జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్ల పోలవరం ప్రాజెక్టుకు 4విధాలుగా నష్టం జరిగిందని తెలిపారు. మొదటిది డయాఫ్రమ్ వాల్ అయితే, అప్పర్, లోయర్ కాపర్ డ్యాం లు దెబ్బతిన్నాయని వివరించారు. గైడ్ బండ్ దెబ్బతినడంతో పాటు విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణం కూడా ఆగిపోయిందని ఈ సందర్భంగా తెలిపారు. ఇక్కడ ఉండే సెంట్రల్ వాటర్ కమిషన్ చేతులు ఎత్తేయటంతో అంతర్జాతీయ నిపుణుల నివేదిక ఆధారంగా ఇప్పుడు నిర్ణయం తీసుకోవాల్సి వస్తోందన్నారు. ఏమాత్రం తప్పిదం జరిగిన ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలు పూర్తిగా నీట మునుగుతాయన్నారు.

# బకాయిల వసూళ్లలో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం

### రూ.14831 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు గుర్తింపు

### అధికారులతో సమీక్షలో మంత్రి నారాయణ



అమరావతి,జూన్28: రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్లలో పెండింగ్ బిల్లులు పేరుకుపోవడంపై మంత్రి నారాయణ ఆరా తీశారు. మున్సిపల్ కార్పోరేషన్‌లపై సచివాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో షాకింగ్ విషయాలు వెలుగు చూశాయి. మొత్తం 851 బిల్లులకు సంబంధించి రూ.14831 కోట్లు పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు లెక్కల్లో తేలింది. కొన్ని ఖాతాల్లో ఉన్న నిధుల కంటే ఖర్చే ఎక్కువ. పట్టణాలను నిలువునా వైసీపీ సర్కార్ ముంచేసింది. తద్వారా కూటమి ప్రభుత్వంపై బకాయిల భారం పడింది. కార్పొరేషన్లలో సాధారణ నిధుల కింద చేపట్టిన పనులు, పథకాలకు సంబంధించి రూ.10232 కోట్ల బకాయిలు ఉన్నట్టు తేలింది. రోడ్లు, డ్రైన్లు, భవనాలు, వీధిలైట్లు, తాగునీటి సరఫరాకు సంబంధించి రూ.246 కోట్లు పెండింగ్ ఉన్నట్టు తెలుస్తోంద. గత ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం కింద రూ.2532 కోట్ల పనులు చేయించింది. ఈ బిల్లులు చెల్లించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.1730 కోట్లు విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది కేవలం రూ.523 కోట్లు మాత్రమే కావడం గమనార్హం. మిగలిన మొత్తం రూ.1206 కోట్లు ఇతర నవరత్నాలకు మళ్లించడం జరిగింది. దీంతో కాంట్రాక్టర్లకు బిల్లులు అందక పనులు అసంపూర్తిగా ఆగిపోయాయి. దీనిపై రివ్యూ కొనసాగుతోంది. స్మార్ట్ సిటీస్ ప్రాజెక్టుపైనా మంత్రి నారాయణ సమీక్షిస్తున్నారు.

## చంద్రబాబుతో తెలంగాణ గవర్నర్ భేటీ

అమరావతి,జూన్ 28 : ఏపీ సీఎం చంద్రబాబుతో తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్ శుక్రవారం భేటీ అయ్యారు. ఉండవల్లిలోని ఆయన నివాసానికి వచ్చిన గవర్నర్‌కు చంద్రబాబు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇరువురూ మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు, పెండింగ్ అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. వీరి భేటీకి ముందు మంత్రి నారా లోకేశ్ గవర్నర్‌కు స్వాగతం పలికి.. శాలువాతో సత్కరించారు. అంతకుముందు గన్నవరం విమానాశ్రయం చేరుకున్న గవర్నర్‌కు.. విమానాశ్రయంలో అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన చంద్రబాబు నివాసానికి బయలుదేరి వెళ్లారు.

# నీట్ రద్దు చేయాలంటూ.. తమిళనాడు అసెంబ్లీ తీర్మానం

చెన్నై: వైద్య విద్యా సంస్థల్లో ప్రవేశాలకు నిర్వహించే జాతీయస్థాయి అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్) పేపర్ లీక్‌పై దేశ వ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం పార్లమెంట్‌ను ఈ అంశం కుదిపేసింది. ఈ నేపథ్యంలో నీట్ రద్దు చేయాలంటూ ఏకగ్రీవ తీర్మానాన్ని తమిళనాడు అసెంబ్లీ ఆమోదించింది. నీట్‌ను రద్దు చేయాలని, నీట్ అమలుకు ముందు మాదిరిగా 12వ తరగతి



మార్కుల ఆధారంగా మెడికల్ అడ్మిషన్లు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వాలను అనుమతించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.కాగా, నీట్-యూజీ 2024 ఎగ్జామ్ పేపర్ లీక్, నీట్-పీజీ 2024 పరీక్షను ఆకస్మికంగా వాయిదా వేయడంపై అభ్యర్థుల్లో గందరగోళం నెలకొన్నది. ఈ తరుణంలో తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ శుక్రవారం నీట్ రద్దు తీర్మానాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. మణితనేయ మక్కల్ కట్చి, మరుమలార్చి ద్రవిడ మున్నేట్ర కజగం, తమిళగ వెట్రి కజగం, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్కిస్ట్) సహా పలు ప్రాంతీయ పార్టీలు ఈ తీర్మానానికి మద్దతు తెలిపాయి.మరోవైపు దేశవ్యాప్తంగా మెడికల్ అడ్మిషన్ల కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) నిర్వహించిన నీట్ నుంచి మినహాయించాలన్న తమిళనాడు డిమాండ్‌ను డీఎంకే ఎంపీ కనిమొళి ఢిల్లీలో పునరుద్ఘాటించారు. 'మాకు నీట్ వద్దు అని తమిళనాడు స్పష్టంగా చెబుతోంది. నీట్ సరైన పరీక్ష కాదని ఇప్పుడు రుజువైంది. నీట్ వల్ల విద్యార్థులు చాలా నష్టపోతున్నారు' అని మీడియాతో ఆమె అన్నారు. గతంలో నీట్ మినహాయింపుతోపాటు తాజాగా నీట్ రద్దు చేయాలన్న తీర్మానాన్ని రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిందని వెల్లడించారు.


# లోక్ సభ జులై 1కి వాయిదా

న్యూఢిల్లీ: నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్ టిఏ) నిర్వహించిన 'నీట్' పరీక్షలో జరిగిన అవకతవకలపై ప్రతిపక్ష కూటమి అయిన ఇండియా బ్లాక్ లోక్ సభ, రాజ్యసభలోనూ శుక్రవారం పట్టుబట్టాక సభలో గలాభ మొదలయింది. దాంతో రెండు సభలను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత మళ్లీ సమావేశ మొదలయినప్పటికీ వేడి చల్లారకపోయే సరికి లోక్ సభ ప్రొసీడింగ్స్ ను జులై1 (సోమవారం)కి వాయిదా వేశారు.బిజెపి నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకుర్ లోక్ సభలో నేడు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ప్రధాని మోడీ జులై 2న సమాధానాలు ఇవ్వనున్నారు. బిజెపి ఎంపీ బన్సురీ స్వరాజ్ రెండో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.



# వైసీపీ ఎంపీలు బీజేపీలో చేరబోతున్నట్లు వార్తలు.. క్లారిటీ ఇచ్చిన సోము వీర్రాజు

వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి బీజేపీలో చేరబోతున్నట్లు ఏపీ రాజకీయాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు స్పందించారు. అవన్నీ ఊహాగానాలు మాత్రమేనని తెలిపారు. వైసీపీ ఎంపీలు అవినాశ్ రెడ్డి, మిథున్ రెడ్డి తమ పార్టీకి టచ్‌లో లేరని.. వాళ్లను తాము ఆహ్వానించమని స్పష్టం చేశారు. వాళ్లను పార్టీలో చేర్చుకునే ఆలోచనే




లేదని కుండబద్ధలు కొట్టారు.ఇక ఈవీఎంలపై అనుమానాలు ఉన్నాయంటూ వైఎస్ జగన్‌తో పాటు వైసీపీ నేతలు చెప్పడంపై కూడా సోము వీర్రాజు స్పందించారు. ఈవీఎంలపై అనుమానాలు ఉన్నాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం హుందాతనంతో వ్యవహరించాలని సూచించారు. అలాగే కాంగ్రెస్ పార్టీలో అహంకార ధోరణి మారట్లేదని విమర్శించారు. ఎమర్జెన్సీ కాలం నుంచి కాంగ్రెస్ పార్టీ అదే తీరు కనబరుస్తుందని.. ఇప్పుడు పార్లమెంటులో కూడా ఇదే ధోరణితో వ్యవహరిస్తుందని మండిపడ్డారు.రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి బీజేపీకి టచ్‌లో ఉన్నారని మొదటగా జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మిథున్ రెడ్డి స్వయంగా కేంద్ర నాయకత్వంతో మాట్లాడుతున్నారని తెలిపారు. బీజేపీ ఒప్పుకుంటే అవినాశ్ రెడ్డి మినహా వైసీపీ ఎంపీలంతా పార్టీ మారడానికి రెడీగా ఉన్నారని బాంబు పేల్చారు. అయితే బీజేపీ నాయకత్వం వారిని అక్కర్లేదని చెప్పిందని, అయినప్పటికీ మిథున్ రెడ్డి ఇంకా లాబీయింగ్ నడిపిస్తున్నారని చెప్పారు. ఆదినారాయణ రెడ్డి వ్యాఖ్యల తర్వాతే వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి బీజేపీలో చేరబోతున్నట్లుగా ప్రచారం జోరందుకుంది.

# నేడు కొండగట్టుకు డిప్యూటి సిఎం పవన్

### పవన్ కళ్యాణ్ రాకతో భారీగా ఏర్పాట్లు

హైదరాబాద్,జూన్28: జనసేన చీఫ్, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శనివారం జగిత్యాల జిల్లాలోని కొండగట్టు పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోనున్నారు. దీంతో పవన్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ మేరకు ఏపీ పోలీసులు పవన్ పర్యటన షెడ్యూల్‌ను విడుదల చేశారు. వారాహి అమ్మవారి దీక్షలో పవన్ కళ్యాణ్.. శనివారం ఉదయం 7 గంటలకు మాదాపూర్‌లోని తన నివాసం నుంచి రోడ్డు మార్గంలో కొండగట్టుకు బయల్దేరనున్నారు. ఉదయం 11 గంటలకు కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి ఆయన చేరుకోనున్నారు. గంటన్నర పాటు కొండగట్టు పుణ్యక్షేత్రంలో పవన్ గడపనున్నారు. ఆంజనేయస్వామికి పవన్ ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు కొండగట్టు నుంచి మాదాపూర్‌కు రోడ్డు మార్గంలో తిరిగి రానున్నారు.



సాయంత్రం 4.30కు మాదాపూర్ చేరుకోనున్నారు. శనివారం రాత్రికి హైదరాబాద్‌లోనే డిప్యూటీ సీఎం పవన్ బస చేయనున్నారు. పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి దీక్ష వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో గెలవడంతో పవన్ కళ్యాణ్ జూన్ 26న వారాహి అమ్మవారి దీక్షను తీసుకున్నారు. 11 రోజుల పాటు నిష్టగా ఈ దీక్షను పవన్ కళ్యాణ్ పాటించనున్నారు. పసుపు రంగు దుస్తుల్లో ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా ఉన్న పవన్ కళ్యాణ్ ఫొటోలు చూసి ఫ్యాన్స్ పండుగ చేసుకుంటున్నారు. అయితే ఈ దీక్ష దుస్తుల్లో ఉన్న పవన్ కళ్యాణ్ చెప్పులు వేసుకుని కనిపించడం చర్చనీయాంశంగా మారింది.

# సంపాదకీయం

శనివారం 29-06-2024

## పాలన కంటే రాజకీయ కక్షలే ప్రధానమా

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామ్యబద్ధంగా అధికారాన్ని చేజిక్కించుకొని పాలిస్తున్నారంటే దానికి ప్రజాస్వామ్య ఓటింగ్ విధానం(సివిల్ సొసైటీ) కీలకం. కానీ, అధికారాన్ని చేపట్టిన తర్వాత సివిల్ సొసైటీని, సాధారణ పరిపాలన విధానాన్ని పూర్తిగా పక్కన పెట్టి తమ రాజకీయ లబ్ధికి ఉపయోగపడే వ్యవస్థను రూపొందించుకుంటున్న విషయాన్ని అందరూ గమనించాలి. గత ప్రభుత్వాలు చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాల వల్లనే ప్రజలు ఒక రాజకీయ పార్టీని దించేసి, మరొక పార్టీ పరిపాలనకు అవకాశం కల్పిస్తున్నారు. సివిల్ సొసైటీ సాధారణ పరిపాలన వ్యవహారాలు నిర్వాణ విధానం అమలు చేసిన రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. కాబట్టి ప్రజాభీష్టం మేరకు పరిపాలన ఉండాలి. సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ముఖ్యంగా గ్రామీణ జీవన వ్యవస్థ, ఆర్థిక బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు, వ్యవసాయ రంగం, పారిశ్రామిక గ్రామీణ అభివృద్ధి, ఉపాధి కల్పన వంటి రంగాలపై ప్రధాన దృష్టి కేంద్రీకరించాలి. ముఖ్యంగా పెరుగుతున్న ధరల నియంత్రణ, ద్రవ్యోల్బణం కట్టడి వంటి చర్యలకు సాధారణ పరిపాలన వ్యవహారాలుగా గుర్తిస్తారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేపట్టడంలో ఉన్న శ్రద్ధ సాధారణ పరిపాలన వ్యవహారాలపై ప్రస్తుతం ఉండడం లేదు.పరిపాలన అంటే ప్రగల్భాలు పలకడం, వాగ్ధానాలు చేయడం, హామీలు ఇవ్వడం, ఇష్టం ఉన్నట్టుగా రాయితీలు ప్రకటించడం, ఆచరణకు సాధ్యం కాని వరాలు కుమ్మరించడం కానే కాదు. అది అత్యాశ. అంతేకాదు అధికారానికి రావడం కోసం చేస్తున్న పెనుగులాట. మరో రకంగా ప్రజలను, ప్రజాస్వామికవాదులను చేస్తున్న మోసం. ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవాలంటే ప్రధానమంత్రి మోదీ గతంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని రైతుల యొక్క ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీలు నీటి మూటలయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలో గతంలో దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, మూడెకరాల భూమి ఉచితంగా ఇస్తామని కేసీఆర్ ఇచ్చిన హామీలు నీటిమూటలే. ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నవరత్నాల పేరుతో హామీలు ఇచ్చి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి జర్నలిస్టులు, ప్రతిపక్షాలు, స్వపక్షాలను కూడా వంచించింది. ఇప్పుడు తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఎనలేనటువంటి హామీలు వాగ్ధానాలు ఇచ్చి ప్రతిపక్షాల ఆగ్రహానికి వెనువెంటనే గురైంది. అందుకే, ఇదంతా పరిపాలనలో భాగం కానే కాదు. ఇది కేవలం ఎన్నికల డ్రామా. ప్రజలను మోసం చేసే విధానం. పరిపాలనకు వికృత రూపమే ఈ హామీలు. ఇవి పరిపాలనలో భాగం కానేకాదు. పాలకులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి గుణపాఠం తెచ్చుకొని హామీలను మానుకొని వాగ్ధానాలకు తెర దించాలి. అభివృద్ధి ఫలాలు సమాజం యావత్తు అనుభవించే విధంగా నిర్మాణాత్మకమైనటువంటి కార్యక్రమాలను చేపట్టడం పరిపాలనలో ప్రధానమైన ఘట్టం. వంతెనలు, ప్రాజెక్టులు, కాలువలు, నిర్మాణాలు, గృహ వసతి, పట్టణాలు, నగరాలు, పరిశ్రమలు, పారిశ్రామిక కేంద్రాలు నిర్మించడం ద్వారా యువతకు ఉపాధి కల్పించడంతోపాటు ప్రజలందరికీ మహోన్నతమైనటువంటి సౌకర్యాలు అందించడానికి అవకాశం ఉంటుంది. ఈ వైపుగా దృష్టి సారించిన ప్రభుత్వమే నిజమైనటువంటి సమయ స్ఫూర్తి గల ప్రభుత్వం అవుతుంది. దారిద్ర్య రేఖ దిగువన గల వర్గాలను మానవాభివృద్ధి క్రమంలో చేర్చడానికి ఆదాయ ప్రాతిపదిక మీద సమానత్వాన్ని సాధించే క్రమంలో పేద వర్గాలకు ఊరట కల్పించవలసిన అవసరం ఉంది. అదే సందర్భంలో పేదలకు పన్ను నుండి మినహాయింపు ఇవ్వడంతో పాటు సంపన్న వర్గాలకు పురోగమి పన్ను విధించడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవడానికి ప్రభుత్వం సాహసోపేత నిర్ణయం తీసుకోవాలి. ఇది సత్తా గల ప్రభుత్వాలకే సాధ్యం. ముందుగా భూమిలేని పేద వర్గాలు, రెక్కాడితే కానీ డొక్కాడని నిరు పేదలు, వలస కార్మికులు, చేతి వృత్తులు, చిరు వ్యాపారులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఆ వర్గ ప్రయోజనం కోసం వారిని సర్వే చేసి ఆయా సంస్థల్లో పనిచేస్తున్న వారి డేటాను సమీకరించి సంస్థ పరంగానూ, ప్రభుత్వ పరంగానూ అవకాశాలను మెరుగుపరచడం కోసం సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడం ప్రభుత్వాల యొక్క బాధ్యత.ఈ దేశ సంపద ప్రజలందరికీ చెందాల్సినది పోయి కొద్ది సంపన్న కుటుంబాలకు మాత్రమే అందుబాటులో ఉండడం రాజ్యాంగ రీత్యా దుర్మార్గం. అందుకు ఈ స్థితికి కారకులైన పాలకులకు ఎంత కఠిన శిక్ష విధించినా తప్పులేదు. 77 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ పరిపాలనలో ప్రస్తుతం దేశ సంపద 40 శాతం ఒక్క శాతం సంపన్న వర్గాల చేతిలో ఉన్నదంటే దానికి పాలకులు బాధ్యులు కాదా. ఈ అసమానతలు, అంతరాలను కొనసాగించాలని చూస్తున్నటువంటి ఆగంతకులైనటువంటి పాలకులకు కఠిన శిక్ష విధించాల్సిందే. రాజ్యాంగం అందుకు అనుమతించి సర్వోన్నత న్యాయస్థానం శిక్ష విధించాలి. గత 10 ఏళ్లలో దేశంలో 14 లక్షల కోట్ల మొండి బకాయిలను రద్దుచేసి కేంద్రం పెట్టుబడిదారులకు వంత పాడితే ఇటీవల బడ్జెట్లో కేంద్రం సంపన్న వర్గాల యొక్క పన్ను రాయితీని ప్రకటించడం ద్వారా సంపన్న వర్గాలకు ఊడిగం చేయడమే కాదు అసమానతలను మరింత పెంచి పోషించడం. ఇది ప్రజాస్వామ్య విరుద్ధం. అంతేకాదు, అశాంతికి, పోరాటాలకు, వర్గ సంఘర్షణకు దారితీస్తుందని సోయి లేకపోతే ఎలా? ఇప్పటికీ 15 శాతం జనాభా దారిద్ర్య రేఖ దిగువన జీవిస్తుంటే పేదరికం, ఉపాధి అవకాశాల లేమి కారణంగా కోట్లాది ప్రజానీకం రెండవ శ్రేణి పౌరులుగా అనాథలుగా జీవిస్తుంటే పాలకులకు ఇసుమంత కూడా రోషం లేకపోతే ఎలా? ఆసమానతలు అంతరాలను నిర్మూలించే క్రమంలో సమయస్ఫూర్తిని ప్రదర్శించడం ద్వారా దేశ సంపదను అందరికీ సమానంగా పంపిణీ చేసే క్రమంలో ఉదాత్తమైనటువంటి నిర్ణయాలను తీసుకోవడమే నిజమైన పాలన. లేకుంటే ఆ పరిపాలన ప్రజల చేతిలో బలి కాక తప్పదు.మానవాభివృద్ధి ప్రభుత్వ బాధ్యత. కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డ, చదువు, వైద్యం, విద్యుత్ శక్తి, ఇతర అవసరాలను సమకూర్చుకోలేనటువంటి దుస్థితిలో కోట్ల కుటుంబాలు ఈ దేశంలో కొట్టుమిట్టాడుతున్నాయి. అందుకే, జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ అమర్త్యసేన్ కనీస అవసరాలను తీర్చుకోగలిగిన మానవాభివృద్ధిని సాధించకపోతే ఆ ప్రభుత్వానికి అర్థం లేదు, అది పరిపాలన కానే కాదు అని నిష్కర్షగా విమర్శించిన తీరు పాలకులకు గుర్తు రాకపోతే ఎలా? అన్నపు రాశులు ఒకచోట, ఆకలి మంటలు మరొక చోట. భవనాలు, ఆస్తులు, అంతస్తులు ఒకచోట, బక చిక్కిన డొక్కలు, మాడిన మనుషులు మరొకచోట. ఇంత దౌర్భాగ్యమైనటువంటి వివక్షత ఈ దేశంలో కొనసాగుతుంటే ఇది మానవాభివృద్ధి ఎలా అవుతుంది? కనీస అవసరాలకు కూడా నోచనటువంటి కోట్లాది మందిని జనజీవన స్రవంతిలోకి తీసుకురావడానికి కూడా మనసొప్పని పాలకులకు కఠిన శిక్ష విధించాల్సిందే.

# 2029 మిత్రులెవరు..శత్రువులెవరు...

విజయవాడ, జూన్ 28,024 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మేలి మలుపును తిప్పాయి. సూపర్ సీనియర్ అయిన చంద్రబాబు ముఖ్యమంత్రి అయి ఉండవచ్చు కానీ రాజకీయాల్ని మలుపు తిప్పింది. ఇప్పుడు ప్రభుత్వంలోనూ కీలక పాత్ర పోషిస్తోంది యువనేతలే. కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారు.. రాజకీయంగా ఎదురుదెబ్బలు తిన్నా ముందడుగు వేసిన వారు అనేక మంది యువనేతలు ఈ సారి అటు లోక్ సభలో.. ఇటు అసెంబ్లీలో అడుగు పెట్టారు. ముందు ముందు 1980 బ్యాచ్ పొలిటీషియన్లు అంతా సైడ్ కానున్నారు. యువత ముందుకు రానున్నారు. అది ఎమ్మెల్యే , ఎంపీల స్థాయిలోనే కాదు.. రాష్ట్రాన్ని నడిపేందుకు కూడా యువనేతలే పోటీ పడనున్నారు. అలాంటి వారిలో ముగ్గురు ఇప్పుడు మన ముందు ఉన్నారు. టీడీపీ యువనేత నారా లోకేష్, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి. రాజకీయాల్లో మిత్రుత్వం, శత్రుత్వం శాశ్వతం కాదు. అందరికీ అత్యున్నత స్థానానికి చేరాలని ఉంటుంది. అందుకే ఇప్పుడు ఉన్న మిత్రుత్వాల్ని, శత్రుత్వాన్ని పక్కన పెడితే.. భవిష్యత్ రాజకీయం ఎలా ఉంటుందని ఊహిస్తే.. ఊహాకంతనంగా టఫ్‌గా ఉండబోతోందని అంచనా వేయవచ్చు. చంద్రబాబునాయుడు వయసు 74 ఏళ్లు, వచ్చే ఎన్నికల నాటికి 80 చేరుతుంది. ఎంత ఫిట్‌గా ఉన్నా.. వయసు మాత్రం మీద పడినట్లే. ఆయన రాజకీయంగా యాక్టివ్ గా ఉన్నా సరే తెలుగుదేశం పార్టీని నడిపించే ప్రత్యామ్నాయ నాయకుడ్ని తెరపైకి తేవాల్సిందే. ఇప్పటికే నారా లోకేష్ పార్టీపై పట్టు సాధించారు. ఎన్నో ట్రోలింగ్స్ ను ఎదుర్కొని యువగళం పాదయాత్ర ద్వారా పార్టీ విజయంలో తన వంతు పాత్ర నిర్వహించారు. ఇప్పటికీ నారా లోకేష్ వయసు కేవలం 41 సంవత్సరాలు మాత్రమే. ఆయన రాజకీయంగా తనను తాను ప్రూవ్ చేసుకునేందుకు రెడీగా ఉన్నారు. పరిపాలనా పరంగా.. పార్టీని క్రమబద్ధంగా నడిపించే విషయంలోనూ .. కష్టపడే అంశంలోనూ ఆయన నాయకత్వ లక్షణాలు నిరూపించుకున్నారు. ఓడిపోయిన మంగళగిరిలో.. తన సొంత సామాజికవర్గం లేనప్పటికీ 90వేలకుపైగా మెజార్టీతో గెలవడం అంటే... చిన్న విషయం కాదు. ఐదేళ్ల పాటు క్రమబద్ధంగా పని చేశారు. అలాంటి ప్రణాళికలు ఆయన వద్ద చాలా ఉన్నాయి. అయితే ఇప్పటికిప్పుడు తాను వారసుడ్ని అయిపోవాలని లోకేష్ కూడా అనుకోవడం లేదు. గెలుపులో క్రెడిట్ కోసం కూడా ఆశపడలేదు. వచ్చిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకుని తన ఇమేజ్ ను అంతకంతకూ పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. రాబోయే రోజుల్లో టాప్ స్పాట్ అంటే సీఎం పీఠానికి గట్టిగా పోటీ పడే నాయకుల్లో లోకేష్ ముందు వరుసలో ఉంటారని ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.రాజకీయాల్లోకి అందరూ వచ్చేది అత్యున్నత స్థానం చేరుకోవడానికే. పవన్ కల్యాణ్ మొదటి అడుగుల్లో తడబడి ఉండవచ్చు కానీ.. రాజకీయం ఎలా చేయాలో అర్థం చేసుకున్న తర్వాత ఆయన మొదటి అడుగు విజయవంతంగా వేశారు. ఇప్పుడు ఆయన డిప్యూటీ సీఎం అయ్యారు. కానీ రాబోయే రోజుల్లో తాను..తన పార్టీని ఆ స్థాయిలోనే ఉంచారని అనుకోరు. ఖచ్చితంగా ఎదగాలని అనుకుంటారు. ఆయన పార్టీ ఎదిగితే తమ పార్టీని తగ్గించుకోవాలని టీడీపీ అనుకోదు. అది వేరే రాజకీయం. ఇప్పటికిప్పుడు పవన్ ముందున్న లక్ష్యం.. తనను తాను మంచి పాలకుడిగా ప్రజల ముందు నిరూపించుకోవడం. తన చేతికి ముఖ్యమంత్రి పీఠం వచ్చినా సమర్థంగా పని చేస్తానని.. తనపై ఉన్న అంచనాలకు తగ్గట్లుగా పనితీరు కనబరుస్తానని అందరికీ చూపించగలగడం లక్ష్యం. అదే పనిలో ఉన్నారు. అలాగే పార్టీని బలోపేతం చేసుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకూ పవన్ కు పార్టీ ఉంది. లీడర్లు కానీ క్యాడర్ కానీ లేరు. అభిమానుల బలాన్ని.. పొత్తుల ద్వారా పూర్తి స్థాయిలో ప్రయోజనకరంగా మార్చుకోవడంలో సక్సెస్ అయ్యారు. ఇక ముందు పార్టీని .. క్యాడర్ ను..లీడర్లను డెలవప్ చేసుకోవాల్సి ఉంది. వచ్చే పదేళ్ల పాటు టీడీపీతో అనుబంధం కొనసాగాలని ఆయన ఎన్నికలకు ముందే చెప్పారు. అంటే ఆయన వచ్చే ఎన్నికల నాటికి కూడా టీడీపీతోనే కూటమితోనే ఉండాలనుకుంటున్నారు. రాజకీయంగా ఏం జరుగుతుందో చెప్పలేము కానీ..ముఖ్యమంత్రి పీఠాన్ని అందుకోవాలన్న కోరిక ఆయనలోనూ బలంగా ఉంటుంది. వచ్చే ఐదేళ్లు లేదా పదేళ్ల తర్వాత చూస్తే.. ఆ సీటు కోసం పోటీ పడేవాళ్లలో పవన్ కల్యాణ్ అగ్రభాగంలో కనిపిస్తూనే ఉంటారు. అది సొంతంగా అయినా... లేకపోతే పొత్తుల ద్వారా అయినా సరే. యాభై ఐదేళ్ల పవన్ కల్యాణ్ బలమైన ప్రజెన్స్ లేని రాజకీయాలను వచ్చే ఇరవై ఏళ్ల పాటు ఊహించలేం. జగన్మోహన్ రెడ్డి తానే 2029లో సీఎం అని అనుకుంటున్నారు. ఆయనకు సీట్ల పరంగా ఎన్ని తక్కువ సీట్లు వచ్చినా ఓటింగ్ మాత్రం నలభై శాతం వచ్చింది. విపక్ష పార్టీలన్నీ కలిసి పోటీ చేయడం వల్ల కన్సాలిడేషన్ జరిగింది. అధికారంలో ఉన్న పార్టీకి పథకాలు.. ఇతర వర్గాల మద్దతు ఉంది. ఈ కారణంగా ఆయన బలమైన నేతగానే ఉన్నారు. అయితే ఇప్పటికే ఐదేళ్లు సీఎంగా చేశారు. ఆయన పనితీరుకు మైనస్ మార్కులు పడ్డాయి. వచ్చే ఎన్నికల్లో మరోసారి బలంగా ముందుకు వస్తానని అంటున్నారు. కానీ జగన్మోహన్ రెడ్డికి లోకేష్, పవన్ కల్యాణ్‌ల కన్నా ఎక్కువ సవాళ్లు ఉన్నాయి. ముందుగా పార్టీని కాపాడుకోవాలి. కేసుల నుంచి బయటపడాలి.. అంతకు మించి కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చే ముప్పును తప్పించుకోగలగాలి. ఇటీవలి ఎన్నికల్లో రాయలసీమలో ఓటింగ్ సరళి చూస్తే.. దళిత ముస్లిం ఓట్లు భారీగా కాంగ్రెస్ కు పడ్డాయి. ఈ కారణంగా కడపసిటీ వంటి చోట్ల వైసీపీ అభ్యర్థులు పరాజయం పాలయ్యారు. తనకు ఉన్న అక్రమాస్తుల కేసులను తప్పించుకోవడం అంత సులువు కాదు. పదేళ్లకుపైగా ట్రయల్‌కు రావడం లేదని కోర్టుల్లో పిటిషన్లు దాఖలయ్యే పరిస్థితి ఉంది. వాటి సంగతి త్వరగా తేల్చే సే అవకాశాలు ఉన్నాయి. గత ఐదేళ్ల పాలనలో మద్యం , ఇసుక, గనులు వంటి వాటి విషయాల్లో కొత్త విచారణలు జరగబోతున్నాయి. మరో వైపు పార్టీ నేతల్ని కాపాడుకోవాల్సి ఉంది. టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తే ఉత్తారంధ్ర ను?ంచి గుంటూరు వరకూ ఆ పార్టీల అభ్యర్థులకు వచ్చిన మెజార్టీలు చూస్తే.. వైసీపీ కోలుకోవం కష్టమన్న అభిప్రాయం వినిపిస్తోంది. అదే టీడీపీ, జనసేన వేర్వేరుగాపోటీ చేస్తే ఆ రెండు పార్టీల మధ్యనే పోరాటం జరుగుతుందన్న అభిప్రాయం వినిపిస్తోంది. అందుకే జగన్ ముందు వచ్చే ఐదేళ్లు ఎన్నో సవాళ్లు ఉంటాయి. వాటన్నింటినీ ఎదుర్కొంటూ నిలబగలిగితే... అత్యున్నత పీఠాన్ని దక్కించుకునే రేసులో ఆయన కూడా ఉంటారు. తనకు వయసు అయిపోలేదని సత్తువ ఉందని ఆయన క్యాడర్ కు చెబుతున్నారు. జగన్ వయసు 51 ఏళ్లే. ప్రస్తుతం చంద్రబాబు సీఎంగా ఉన్నారు. పవన్ డిప్యూటీ సీఎంగా ఉన్నారు. లోకేష్ కీలక శాఖల మంత్రిగా ఉన్నారు. కానీ ఆయన పవన్ కంటే ఎక్కువ పవర్స్ కలిగి ఉంటారని చెప్పాల్సిన పని లేదు. పవన్ కల్యాణ్ తన శాఖలకే పరిమితమవుతారు..కానీ లోకేష్ దాదాపు అన్ని శాఖల బాధ్యతలను అనధికారికంగా చూస్తారు. చంద్రబాబు పూర్తిగా పెట్టుబడులు..అమరావతి, పోలవరం వంటి వాటి మీద దృష్టి పెట్టవచ్చు. అయితే రాబోయే కాలంలో రాజకీయంలో తన పాత్రేమిటి అని పవన్ విశ్లేషించుకుంటే సీఎం పీఠానికి తనను తాను పోటీదారునిగా మార్చుకునేందుకు వీలైనంత వేగంగా పావులు కదిపే అవకాశం ఉంది. అతి వచ్చే ఎన్నికల నాటికి జరుగుతుందా.. ఆ తర్వాత జరుగుతుందా అన్నది చెప్పలేము. చంద్రబాబు రిటైరయ్యే పరిస్థితి వస్తే.. వచ్చే ఐదేళ్లకో పదేళ్లకో ఖచ్చితంగా సీఎం రేస్ ఉంటుంది. లోకేష్ సీఎం అయితే పవన్ లైట్ తీసుకోరు. తానే సీఎం కావాలనుకుంటారు. వీరికి పోటీగా జగన్మోహన్ రెడ్డి ఉండనే ఉంటారు. అందుకే భవిష్యత్‌లో జరగబోయే రాజకీయాల్లో ఎవరు మిత్రులు.. ఎవరు ప్రత్యర్థులు అన్నది అంచనా వేయడం ఇప్పుడు కష్టం. కానీ ఏపీ రాజకీయాల్లో మాత్రం బలమైన యువనేతల ముద్ర స్పష్టంగా కనిపించబోతోందని అను?కోవచ్చు.

# ఆపరేషన్ పెద్దిరెడ్డి...



తిరుపతి, జూన్ 28, జగన్ రాజకీయంగా దెబ్బతీశారు చంద్రబాబు. కూటమి కట్టి దారుణ పరాజయాన్ని చవిచూసేలా చేశారు. ఇంతటితో చంద్రబాబు దాహం తీరలేదు. ముందుగా జగన్ ఆయువుపట్టులపై దృష్టి సారించారు. ముల్లును ముల్లుతోనే తీయాలి.. కర్ర విరగకూడదు, పాము చావకూడదు అన్నట్టు.. జగన్ ని టచ్ చేయకుండానే.. ఆయన బలాలపై దృష్టి పెట్టారు చంద్రబాబు. వైసీపీలో నెంబర్ 2 గా భావిస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సినిమా చూపిస్తున్నారు.వైసీపీ ఆవిర్భావం తర్వాత జగన్ వెంట నడిచారు పెద్దిరెడ్డి. గత పది సంవత్సరాలుగా వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చారు. గత ఐదు సంవత్సరాలుగా అయితే.. పెద్దిరెడ్డి అంటే రాయలసీమ.. రాయలసీమ అంటే పెద్దిరెడ్డి అనేలా పరిస్థితి ఉండేది. చివరకు మాజీ సీఎం హోదాలో చంద్రబాబు కుప్పంలో పర్యటించాలన్నా పెద్దిరెడ్డి దయాదాక్షణ్యాలపై ఆధారపడే అంతటి పరిస్థితి వచ్చింది. చంద్రబాబు విపక్షనేతగా పుంగనూరులో అడుగుపెడతానంటేనే చుక్కలు చూపించారు పెద్దిరెడ్డి. అంగళ్లలో అరాచకమే సృష్టించారు. అంతటితో ఆగకుండా వందలాది మంది టిడిపి నేతలను అరెస్టు చేయించారు. రోజుల తరబడి జైల్లో మగ్గేలా చూశారు. చివరకు అవినీతి కేసులకు తోడు అంగళ్ళ కేసును చంద్రబాబు మెడకు చుట్టారు. ఇవన్నీ చంద్రబాబు మైండ్ లో ఉన్నాయి. అందుకే అధికారంలోకి వచ్చిన తర్వాత ఆపరేషన్ పెద్దిరెడ్డిని ప్రారంభించారు.చంద్రబాబు పేరుకే కుప్పం పర్యటన. సీఎం అయిన తర్వాత సొంత నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. రెండు రోజులపాటు అక్కడే గడిపారు. కానీ సింహభాగం పుంగనూరు నియోజకవర్గానికి కేటాయించారు. పుంగనూరు టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి అలియాస్ చల్లా బాబు తో పాటు టిడిపి నేతలు కుప్పం వచ్చారు. వారికి పలు సూచనలు చేశారు చంద్రబాబు. అయితే చంద్రబాబు ఇలా కుప్పం నుంచి బయటకు అడుగు పెట్టారో లేదో.. పుంగనూరులో ప్రకంపనలు మొదలయ్యాయి. పుంగనూరు మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాషా తో పాటు 12 మంది కౌన్సిలర్లు సైకిల్ ఎక్కారు. తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. మరికొందరు చేరేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ పరిణామాలతో పెద్దిరెడ్డిలో ఒక రకమైన ఆందోళన ప్రారంభమైంది. ఇప్పటికే పెద్దిరెడ్డి కుమారుడు మిథున్ రెడ్డి బిజెపితో మంతనాలు ప్రారంభించారు. అయినా సరే పెద్దిరెడ్డి కుటుంబం విషయంలో చంద్రబాబు వెనక్కి తగ్గే పరిస్థితి కనిపించడం లేదు. ఒకప్పుడు పుంగనూరు గడ్డ నాది అంటూ సవాల్ చేసిన పెద్దిరెడ్డిని.. శాశ్వతంగా ఆ నియోజకవర్గానికి దూరం చేసేందుకు చంద్రబాబు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తానికైతే పెద్దిరెడ్డి తో తనకు ఎదురైన అవమానాలకు బదులిచ్చేందుకు చంద్రబాబు గట్టిగానే ప్రయత్నాలు ప్రారంభించారు.

# పుంగనూరులో వైసీపీకి షాక్



తిరుపతి, జూన్ 28,వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి షాక్ తగిలింది. పుంగనూరు నియోజకవర్గం నుంచి టిడిపిలో చేరికలు పెరిగాయి. పుంగనూరు మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాషా తో పాటు 12 మంది కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలో చేరిపోయారు. స్థానిక టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి సమక్షంలో వీరంతా తెలుగుదేశం పార్టీలో చేరారు. మరి కొంతమంది కౌన్సిలర్లు టిడిపిలో చేరేందుకు సిద్ధపడినట్లు సమాచారం. అదే జరిగితే పుంగనూరు మున్సిపల్ పీఠం తెలుగుదేశం పార్టీ ఖాతాలో చేరినట్టే.పుంగనూరు నుంచి సుదీర్ఘకాలం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నియోజకవర్గం ఆవిర్భావం నుంచి పెద్దిరెడ్డి కుటుంబం హవా నడుస్తోంది. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దిరెడ్డి హవా చలాయించడం ప్రారంభించారు. ఒక్క పుంగనూరు కాదు రాయలసీమ నాలుగు జిల్లాల్లో పెద్దిరెడ్డి కను సన్నల్లో రాజకీయాలు నడిచేవి. చిత్తూరు జిల్లాను సైతం శాసించారు. ఈ నేపథ్యంలోనే కుప్పంలో చంద్రబాబును ఓడిస్తానని శపథం చేశారు. ఒక మాజీ సీఎం గా చంద్రబాబు కుప్పంలో అడుగుపెట్టలేని విధంగా వైసీపీ శ్రేణులు వ్యవహరించడం వెనుక పెద్దిరెడ్డి ఉన్నారన్నది బహిరంగ రహస్యం. అయితే ఏపీలో వైసిపి అధికారానికి దూరం కావడంతో పెద్దిరెడ్డికి సీన్ రివర్స్ అవుతోంది. ఆయన సామ్రాజ్యానికి బీటలు వారుతున్నాయి.వాస్తవానికి పోలింగ్ ముగిసిన తర్వాత పెద్దిరెడ్డి విదేశాలకు వెళ్లిపోయారని ప్రచారం జరిగింది. ఆయన కాంట్రాక్ట్ కంపెనీకి చెందిన యంత్రాలు, వాహనాలను అప్పట్లో దక్షిణాఫ్రికాకు తరలించినట్లు టాక్ నడిచింది. ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దిరెడ్డి కనీసం మీడియాకు సైతం దొరకలేదు. జగన్ తర్వాత చంద్రబాబు సర్కార్కు పెద్దిరెడ్డి టార్గెట్ అవుతారని విశ్లేషణలు ఉన్నాయి. సరిగ్గా ఇటువంటి తరుణంలోనే పుంగనూరు మున్సిపల్ కార్యవర్గమంతా తెలుగుదేశం పార్టీలో చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇలా టిడిపిలో చేరిన కౌన్సిలర్లంతా వైసిపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయడం విశేషం. పేరుకే మున్సిపల్ చైర్మన్ అని.. పవర్ అంతా పెద్దిరెడ్డి వద్ద ఉండిపోయిందని అలిన్ భాష ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో మరి కొంతమంది వైసీపీ కౌన్సిలర్లు టిడిపిలో చేరతారని.. పుంగనూరు మున్సిపల్ కార్యాలయం పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు పుంగనూరు నియోజకవర్గంలో పర్యటించారు. అంతకుముందు కూడా పుంగనూరులో పర్యటిస్తుండగా వైసీపీ శ్రేణులు అరాచకాలు సృష్టించాయి. ఆ సమయంలోనే చంద్రబాబు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పుంగనూరు పుడింగు అంటూ పెద్దిరెడ్డిని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. తప్పకుండా పెద్దిరెడ్డి సామ్రాజ్యాన్ని కూలగొడతామని హెచ్చరించారు. ఇప్పుడు అన్నంత పని చేశారు. చంద్రబాబు కుప్పం పర్యటన ముగిసిందో లేదో.. పుంగనూరు మున్సిపల్ కార్యవర్గమంతా తెలుగుదేశం పార్టీలో చేరడం విశేషం.

# 30న డీఎస్సీ నోటిఫికేషన్

విజయవాడ, జూన్ 28, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులంతా ఎప్పుడెప్పుడా అని మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈసారి మొత్తం 16,347 పోస్టులను భర్తీ చేయనున్నట్లు సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఏపీ సర్కార్ డీఎస్సీ ప్రకటనపై కీలక ప్రకటన వెలువరించింది. మెగా డీఎస్సీకి ముందే మరోసారి టెట్ నిర్వహిస్తామని చెప్పిన సర్కార్.. రెండు రకాల నోటిఫికేషన్లు విడుదల చేయాలని యోచిస్తోంది. అందులో మొదటిది టెట్‌తో కూడిన డీఎస్సీ నోటిఫికేషన్ కాగా, రెండోది ఇంతకు ముందే టెట్ పాసైన వారి కోసం నేరుగా మెగా డిఎస్సీకి మరో నోటిఫికేషన్ ఉండవచ్చని భావిస్తున్నారు.ఈ నెల 30న రెండు డీఎస్సీ నోటిఫికేషన్లను ఏపీ ప్రభుత్వం విడుదల చేసే అవకాశం ఉంది. ఇందుక సంబంధించిన పరీక్షల షెడ్యూల్‌ను కూడా అదే రోజు వెల్లడించేందుకే ఏర్పాట్లు చేస్తున్నారు. నియామకాల ప్రక్రియను డిసెంబరు 10లోగా పూర్తి చేసి, జాయిన్ ఆర్డర్స్ కూడా అభ్యర్థులకు పంపిణీ చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలో 80 శాతం పోస్టులు స్థానికులకి అవకాశం ఇచ్చేలా నోటిఫికేషన్‌ను రూపొందిస్తున్నారు. మిగిలిన 20 శాతం పోస్టులను నాన్ లోకల్ కింద భర్తీ చేసే అవకాశం ఉంది.సీఎం చంద్రబాబు సారథ్యంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ మెగా డీఎస్సీకి ఎలాంటి అవరోధాలు తలెత్తకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అర్హులైన అభ్యర్థులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోడానికి వీలుగా ఈ మేరకు ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఇప్పటి వరకూ మళ్లీ టెట్ పరీక్ష నిర్వహిస్తామని చెప్పిన సర్కార్ ఉన్నట్లుండి.. టెట్ కమ్ డీఎస్సీ అని యూటర్న్ తీసుకోవడంతో అభ్యర్థుల్లో గందరగోళం నెలకొంది. మెగా డీఎస్సీకి ముందే టెట్ పరీక్ష నిర్వహిస్తారని అంతా భావించారు. కానీ ఇప్పటికే టెట్ అర్హత పొందిన వారికి విడిగా.. కొత్తగా అర్హత సాధించవల్సిన వారికి మరొకటిగా రెండు డీఎస్సీ నోటిఫికేషన్లు వెలువరిస్తామంటోన్న విద్యాశాఖ నిర్ణయం చర్చణీయాంశంగా మారింది.ఈనెల 30న 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడానికి ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. అనంతరం దరఖాస్తుల స్వీకరణ, వాటి పరిశీలన, పరీక్ష నిర్వహణ, దీంతో పాటే టెట్ నిర్వహణకు వీలుగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రతి జిల్లాలో 80 శాతం పోస్టులను స్థానికులకు ఇచ్చేలా, మరో 20 శాతం నాన్ లోకల్ అభ్యర్థులకు కేటాయించేలా నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు సమాచారం. 26 జిల్లాలకు కాకుండా.. 13 ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన పోస్టులను భర్తీ చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ఆ ఇద్దరికి ఎమ్మెల్సీ ఛాన్స్

విజయవాడ, జూన్ 28, : ఏపీలో మరో ఎన్నిక జరగనుంది. రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఉప ఎన్నిక జరగనుంది. ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి రామచంద్రయ్య, ఇక్బాల్ టిడిపిలో చేరారు. దీంతో వారిపై అనర్హత వేటు పడింది. ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. వచ్చే నెలలో ఎన్నిక నిర్వహించేందుకు ఎలక్షన్ కమిషన్ కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు పై దృష్టి పెట్టారు చంద్రబాబు. డిప్యూటీ సీఎం పవన్ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇద్దరు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖరారు పైన ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఏపీలో కూటమి 166 స్థానాల్లో విజయం సాధించడంతో.. ఇక ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానాలన్నీ కూటమి సొంతం చేసుకునే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.ఏపీలో ఖాళీ అయిన రెండు ఎమ్మెల్సీలకు సంబంధించి ఉప ఎన్నికలకు ఈసీ ఏర్పాటు చేస్తోంది. మరోవైపు అభ్యర్థుల ఎంపిక సైతం ఒక కులిక్కి వచ్చినట్లు సమాచారం. ఎన్నికల సమయంలో చాలామంది నేతలకు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్సీల భర్తీ ప్రక్రియ పై కసరత్తు కొనసాగుతోంది. సూత్రప్రాయంగా అభ్యర్థుల విషయంలో ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పవన్ తో చర్చించి ఆయన ఆమోదం సైతం చంద్రబాబు తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. పవన్ కోసం సీటు త్యాగం చేసిన టిడిపి ఇన్చార్జ్ వర్మకు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని చంద్రబాబు అప్పట్లో హామీ ఇచ్చారు. అందుకే ఈసారి తొలి ఛాన్స్ ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు.

# కర్మ... రిటర్న్...

## బయటకు రాని వైసీపీ నేతలు

నెల్లూరు, జూన్ 28, వైసీపీ లో ఒక్కనేత బయటకు రావడం లేదు. ఐదేళ్లు పదవులు అనుభవించిన వారు ఇప్పుడు కనిపించడం లేదు. ఫలితాలు వచ్చి కొద్ది రోజులే కావడంతో ఇంకా బయటకు రాకపోవచ్చన్న ఒక వాదన వినిపిస్తున్నప్పటికీ పార్టీ కేంద్ర కార్యాలయాన్ని కూలగొట్టినా ఒకరిద్దరు నేతలు తప్ప ఎవరూ స్పందించకపోవడంతో ఇప్పుడు ఆ పార్టీ పరిస్థితి అద్దం పడుతుంది. అధికారంలోకి రాకపోతే ఎవరికైనా ఇంతే పరిస్థితి అని అర్థమవతుంది. నాడు తెలుగుదేశం పార్టీ పరిస్థి?తి కూడా ఇంతే ఉంది. ఇప్పుడు వైసీపీకి అదే పరిస్థితి తలెత్తింది. అధికారంలో లేకపోవడంతో నేతలు కూడా మనకెందుకొచ్చిన పీకులాట అని ఎవరూ పెద్దగా గొంతు విప్పడానికి కూడా సాహసించే ప్రయత్నం చేయడం లేదు. 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీకి చెందిన ఒక్కనేత కూడాబయటకు రాలేదు. అప్పుడు కూడా ఒకరిద్దరు నేతలు మినహా ఎవరూ బయటకు రాలేదు. దాదాపు మూడున్నరేళ్లు అసలు బయటకు రావడానికే నేతలు భయపడ్డారు. బయటకు వచ్చిన నేతలపై నాటి వైసీపీ ప్రభుత్వం కేసులు పెడుతుండటంతో మిగిలిన వారు దూరమయ్యారు. అంతెందుకు 2019 ఎన్నికలలో గెలిచిన 23 మంది ఎమ్మెల్యేలలో నలుగురు వైసీపీ మద్దతుదారులుగా మారిపోయిన మిగిలిన పద్దెనిమిది మందిలో ఒకరిద్దరు మినహా ఎవరూ బయటకు రాలేదు. కానీ అప్పుడు చంద్రబాబు నాయుడు మాత్రం ఊరుకోలేదు. బయటకు వచ్చి తాను ఉన్నానంటూ కార్యకర్తలకు భరోసా ఇచ్చినా ఎవరూ అంత సాహసం చేయలేకపోయారు. పార్టీని గాడిలో పెట్టడానికి చంద్రబాబుకు దాదాపు మూడేళ్లుకు పైగానే పట్టింది. ఒంగోలులో జరిగిన మహానాడు తర్వాతనే నేతలు బయటకు వచ్చి తమ నియోజకవర్గంలో కార్యకర్తలకు అండగా నిలిచారు. చంద్రబాబు ఇచ్చిన ధైర్యం, వరసగా అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సమావేశాలతో పార్టీ ఒక దారిన పడింది. కార్యకర్తలు వస్తున్నా నేతలు మాత్రం ఓటమి నుంచి బయటకు రావడానికి దాదాపు మూడున్నరేళ్లు పట్టిందంటే అతిశయోక్తి కాదు. చాలా మంది ఇతర ప్రాంతాలైన హైదరాబాద్, బెంగళూరు, మద్రాస్ వెళ్లి తమ వ్యాపారాలు చూసుకున్నారు తప్పించి పార్టీ క్యాడర్ కు నేతలు అండగా నిలిచిన వారు అతి కొద్ది మాత్రమేనని చెప్పాలి. చంద్రబాబు నేతలను ఒక దారికి తేవడానికి చాలా కష్టపడాల్సి వచ్చింది. చివరకు గట్టిగా వార్నింగ్ లు ఇస్తే తప్ప బయటకు రాలేదు.ఇప్పుడు వైసీపీ కూడా అదే పరిస్థితి. జగన్ తప్ప ఎవరూ బయటకు రాలేదు.పేర్నినాని, గుడివాడ అమర్‌నాథ్ వంటి నేతలు మాత్రం బయటకు వస్తున్నారు. నేతలు పూర్తిగా నైరాశ్యంలో ఉన్నట్లే కనిపిస్తుంది. ప్రభుత్వం ఇంకా పూర్తిస్థాయిలో తనకార్యక్రమాలు ప్రారంభించలేదు కానీ, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి ఆందోళనలు చేపట్టేందుకు ఇది సమయం కాదన్నది కొందరి నేతల వాదన అయినప్పటికీ కనీసం పార్టీ కేంద్ర కార్యాలయాన్ని కూల్చుడంతోనైనా బయటకు రాకుండా ఉండటం ఎంతవరకూ సబబని క్యాడర్ ప్రశ్నిస్తుంది. గత ఎన్నికల్లో టిక్కెట్లు పొంది గెలుపొందితే అధికారాన్ని ఎంజాయ్ చేసేవారని, అదే గెలవకపోయినంత మాత్రాన క్యాడర్ ను మర్చిపోతే ఎలా అంటూ అనేక మంది సోషల్ మీడియాలో నిలదీస్తున్నారు. జగన్ ఆరు నెలల తర్వాత అంటే డిసెంబరు నుంచి బయటకు వస్తారని అంటున్నారు. అప్పుడేమైనా నేతలు బయటకు వచ్చే అవకాశం ఉందా? లేదా? అన్నది తేలనుంది.

# కస్తూర్బా విద్యార్థినిలకు అస్వస్థత

పరిగి,వికారాబాద్ జిల్లా పరిగి మండలం నస్కల్ గ్రామంలోని కస్తూర్బా పాఠశాలలో విషాదం చోటుచేసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతి అమ్మయికి వాళ్ల ఆరోగ్యం రిత్య ఐరన్ పోలిక్ యాసిడ్ క్యాప్సూల్ ఇవ్వలని పూనుకుంది. అందులో భాగంగా జిల్లా వ్యప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టల్లో ఐరన్ పోలిక్ యాసిడ్ క్యాప్సూల్ ఇచ్చారు. మధ్యాహ్నం ఇచ్చిన ఐరన్ పోలిక్ యాసిడ్ క్యాప్సూల్ వేసుకున్న విద్యార్థులలో 30 మంది విద్యార్థినిలకు అస్వస్థతకు గురైయ్యారు. వాందరిని పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనం సహాయంతో తరలించారు.ట్రీట్మెంట్ అనంతరం కొంత మంది చికిత్స తర్వాత విద్యార్థినిలు కోలుకుంటున్నారు.ముగ్గురు విద్యర్థినీలకు ఆక్సిజన్ తో చికిత్స అందిస్తున్న వైద్యులు.ఇది మెడిసిన్ వేసుకోవడంవల్లా లేదా ఫుడ్ పైజన్ వల్లా అనే పనిలో పడ్డారు వైద్యులు. మెడిసిన్ మధ్యాహ్నం వేసుకుంటే రాత్రి సమయంలో ఎందుకు అస్వస్థతకు గురవుతారు ఫుడ్ సరిగ్గా లేకే ఈవిధంగా జరిగిందంటున్నారు పిల్లలా తల్లిదండ్రులు. పిల్లలందరు ఆసుపత్రి పాలైఇంత ఇబ్బందులు ఎదుర్కోంటుంన్నా కనీస సమాచారం ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

# బృందావన్ కాలనీలో హత్య కలకలం

విజయవాడ,నడిరోడ్డుపై నరికి నరికి ఓ వ్యాపారిని దారుణంగా హత్య చేశాడు ఓ యువకుడు. కన్న కుమార్తె ఎదురుగానే కర్కశంగా హతమార్చాడు. బృందావన్ కాలనీలో గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది. భవానీపురంలోని చెరువు సెంటర్‌కు చెందిన కె.శ్రీరామచంద్రప్రసాద్ (56) బృందావన్ కాలనీలో కిరాణా షాపు నిర్వహిస్తున్నాడు. నిత్యం భవానీపురం నుంచి రాకపోకలు సాగిస్తున్నాడు. ఆయన కుమార్తె దార్శిని ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువు తోంది. విద్యాధరపురానికి చెందిన గడ్డం శివమణికంఠ విజ్ఞాన్ విహార్ స్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. మణికంఠకు ఇన్‌స్టాలో దార్శినితో పరిచయం ఏర్పడింది. నాలుగేళ్లుగా ప్రేమించుకుంటు న్నారు. ఈ విషయం తెలిసిన శ్రీరామచంద్రప్రసాద్ కుమార్తెను హెచ్చరించాడు. బాగా చదువుకుని జీవితంలో స్థిరపడాలన్నాడు. తన కుమార్తె జోలికి రావద్దని మణికంఠను హెచ్చరించాడు. దీంతో కొద్దిరోజులుగా దార్శిని అతడిని పక్కనపెట్టింది. పెళ్లి చేసుకోవాలని మణికంఠ చేసిన ప్రతిపాదనను తిరస్కరించింది. దీనిపై శ్రీరామచంద్రప్రసాద్ కొంతమందిని తీసుకుని మణికంఠ ఇంట్లో పంచాయితీ పెట్టాడు. ఆ తర్వాత మణికంఠ ఇంట్లో రోజూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మణికంఠ తల్లి గురువారం ఇల్లు విడిచి వెళ్లిపోయింది. దీంతో మణికంఠ పగ పెంచుకున్నాడు. గురువారం శ్రీరామచంద్రప్రసాద్ కుమార్తెను తీసుకుని బృందావన్ కాలనీలోని కిరాణా షాపునకు వచ్చాడు. రాత్రి 9 గంటల సమయంలో షాపు మూసేసి ఇద్దరూ ఇంటికి బయల్దేరారు. పగతో రగిలిపోతున్న మణికంఠ కత్తి తీసుకుని బృందావన్ కాలనీకి వచ్చాడు. షాపునకు 100 మీటర్ల దూరంలో ఉన్న ఓ చెట్టు కింద నిలబడ్డాడు. తండ్రీకూతుళ్లు స్కూటర్‌పై వస్తుండగా, ఎదురుగా వెళ్లి బైకుతో ఢీ కొట్టాడు. కిందపడిపోయిన శ్రీరామచంద్రప్రసాద్‌పై కత్తితో వేటు వేశాడు. రోడ్డుపై పడిన తండ్రిని దార్శిని పక్కకు తీసుకెళ్లి కూర్చోబెట్టగానే మళ్లీ నరికాడు. దార్శిని ఎంత ఆపినా విచక్షణ లేకుండా నరికాడు. ఆ తర్వాత ఆమెను బెదిరించాడు. తనతో తిరిగిన వీడియోలు సోషల్ మీడియాలో పెడతానని హెచ్చ రించాడు. చుట్టుపక్కల వారు రాగానే పరారయ్యాడు.

# చిన్నమ్మకు కలిసి రాని కాలం



విజయవాడ, జూన్ 28, కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చింది. ఎన్నికలకు ముందుగానే కూటమి ఏర్పడటంతో అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో పదవుల పంపిణీ జరిగిపోయింది. కేంద్ర, రాష్ట్ర కేబినెట్ లో అన్ని పార్టీలకూ అవకాశం కల్పించారు కేంద్ర ప్రభుత్వంలో జనసేనకు అవకాశమివ్వకపోయినా కూటమిలోని టీడీపీకి మాత్రం రెండు పదవులు లభించాయి. తెలంగాణలో ఎనిమిది స్థానాలను గెలవడంతో ఇద్దరికి మంత్రి పదవులు దక్కాయి. ఏపీలో మూడు పార్లమెంటు స్థానాలు దక్కడంతో ఒకే ఒక్కరికి కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కింది. ఇక శాసనసభ ఎన్నికల్లో బీజేపీ నుంచి ఆరుగురు గెలిచినా ఒక్కరికే రాష్ట్ర కేబినెట్ లో చోటు దక్కింది. ఈ లెక్కలన్నీ ఏం చెబుతున్నాయంటే... బలాబలాలను బట్టి, సామాజికవర్గాలను ప్రధానంగా తీసుకుని కేబినెట్ లో స్థానం కల్పించారు. అయితే ఎన్నికల ముందు నుంచి కూటమి ఏర్పాటు కాకమునుపే ఈసారి దగ్గుబాటి పురంద్రీశ్వరి విజయం సాధిస్తే ఖచ్చితంగా కేంద్ర మంత్రి పదవి లభిస్తుందని ప్రచారం పెద్దయెత్తున జరిగింది. ఎందుకంటే ఆమె రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలుగా కూడా ఉన్నారు. తెలంగాణలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి మంత్రి పదవి దక్కడంతో ఏపీలోనూ అదే ఫార్ములాను బీజేపీ కేంద్ర నాయకత్వం అనుసరిస్తుందని అందరూ అనుకున్నారు. కానీ కేంద్ర కేబినెట్ లో పురంద్రీశ్వరికి స్థానం దక్కలేదు. అనూహ్యంగా నరసాపురం నుంచి తొలిసారి విజయం సాధించిన భూపతిరాజు శ్రీనివాసవర్మకు కేబినెట్ పదవి లభించింది. ఇది ఎవరూ ఊహించని విషయం. ఆయన కూడా ఊహించలేదు. తొలిసారి గెలిచిన తనకు కేంద్ర మంత్రి పదవి ఎందుకు వస్తుందని ఆయన భావించి ఉండవచ్చు కానీ ఏపీ సామాజిక పరిస్థితుల దృష్ట్యా పురంద్రీశ్వరికి కేంద్ర కేబినెట్ లో స్థానం దక్కలేదని చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ నుంచి కేంద్ర మంత్రులు పొందిన వారిలో పెమ్మసాని చంద్రశేఖర్ కమ్మ సామాజికవర్గం కావడంతో అదే సామాజికవర్గానికి మరో కేంద్ర మంత్రి పదవి ఎందుకు ఇవ్వడం అని నాయకత్వం భావించారని కూడా అంటున్నారు. మరో వైపు పురంద్రీశ్వరికి వ్యతిరేకంగా కొందరు కేంద్రనాయకత్వంపై వత్తిడి తెచ్చారని, బీజేపీ నేతల్లోనే కొందరు ఆమెకు కేంద్ర మంత్రి పదవి ఇవ్వవద్దని చెప్పడంతో నాయకత్వం వెనక్కు తగ్గిందంటున్నారు. కొందరు సీనియర్ నేతలు ఆమెకు కేంద్ర మంత్రి పదవి ఇచ్చి పార్టీని సుదీర్ఘకాలం నుంచి నమ్ముకున్న వారిని అన్యాయం చేయవద్దని గట్టిగా కోరడంతో పార్టీ హైకమాండ్ కూడా ఆలోచించి చిన్నమ్మకు చేయి ఇచ్చినట్లు రాష్ట్ర బీజేపీలో గుసగుసలు వినపడుతున్నాయి.. పురంద్రీశ్వరికి స్పీకర్ పదవి దక్కుతుందని పెద్దయెత్తున ప్రచారం జరిగింది. మహిళ స్పీకర్ కు అవకాశం కల్పించడంలో భాగంగా పురంద్రీశ్వరిని ఎంపిక చేస్తారనుకున్నారంతా. కానీ చివరకు ఓంబిర్లా స్పీకర్ అయ్యారు. దీంతో ఇప్పట్లో చిన్నమ్మకు ఏ పదవి కేంద్ర ప్రభుత్వంలో లేనట్లేనని ఆమె సన్నిహితులు ఆవేదన చెందుతున్నారు. తర్వాత మంత్రి వర్గ విస్తరణ జరిగితే అవకాశముంటుందన్న ఆశతో ఉన్నామని వారంటున్నారు. అయితే అక్కడ ఉన్న మోదీ, అమిత్ షా లెక్కలు వేరుగా ఉంటాయి. అందుకే పురంద్రీశ్వరికి పదవి అనేది ఈ దఫా దొరకడం దుర్లభమనేని అన్న కామెంట్స్ కూడా వినపడుతున్నాయి. అతి గా ప్రచారం జరిగి.. చివరకు పురంద్రీశ్వరికి ఏ పదవి దక్కకపోవడంతో ఆమె అనుచరులు నిరాశకు గురయ్యారు.

# చెలరేగుతున్న సైబర్ నేరగాళ్లు..

## వ్యాపారి నుంచి ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరిట రూ. 7కోట్లు స్వాహా..

హైదరాబాద్, జూన్ 28, ఆన్‌లైన్ మోసాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. విద్యార్థులు, గృహిణిలు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులన్న తేడా లేదు. అందరూ సైబర్ నేరగాళ్లకు బాధితులుగా మారిపోతున్నారు.ఎన్ని రకాలు అవగాహన కల్పిస్తున్నా నేరాలు అదుపు కావడం లేదు. ఈ రోజు ఒక విధంగా ఒకరిని మోసం చేస్తే మరో రోజు ఇంకో విధంగా వేరే వ్యక్తిని మోసం చేస్తున్నారు. ఇప్పుడు మరో భారీ మోసం కేరళలో వెలుగుచూసింది. కేరళకు చెందిన ఓ వ్యాపారిని ఆన్‌లైన్ ట్రేడింగ్ పేరుతో మోసం చేశారు. ఏకంగా ఆయన ఉంచి రూ. 7.66 కోట్లు కాజేశారని సమాచారం. దీనికి సంబంధించిన పూర్తి



వివరాలు ఇప్పుడు చూద్దాం..కేరళకు చెందిన 33 ఏళ్ల వ్యాపారవేత్తకు ఓ కొత్త నంబర్ నుంచి కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి తాను ప్రఖ్యాత ఆర్థిక సేవల సంస్థలైన ఇన్వెస్కో క్యాపిటల్ అండ్ గోల్డ్‌మన్ సాచ్స్‌లో ఉద్యోగినని తనను తాను పరిచయం చేసుకున్నాడు. అధిక రాబడికి హామీనిచ్చి పెట్టుబడి పెట్టాలని వివరించారు. అదే ఆశతో, కేరళ వ్యాపారవేత్త మొదట్లో చిన్న పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాడు. ప్రారంభ పెట్టుబడుల తర్వాత, మోసగాళ్లు అతనికి రాబడిని హైలైట్ చేస్తూ తప్పుడు ప్రకటనను చూపించారు. ఈ ప్రకటనలో ఆయన పెట్టుబడి రూ.39,72,85,929కి పెరిగిందని చూపించారు. దీని తరువాత, స్కామర్లు పెట్టుబడులను పెంచమని బాధితుడిని అడిగారు. అయితే బాధితుడు అందుకు నిరాకరించి.. డబ్బు డ్రా చేసేందుకు ప్రయత్నించాడు. దీంతో మోసం వెలుగులోకి వచ్చింది. అనేక సార్లు ప్రయత్నించినా, అతను పెట్టుబడి పెట్టిన నిధులను ఉపసంహరించుకోవడంలో విఫలమయ్యాడు. అతను అప్పటి వరకూ తనతో మాట్లాడిని వ్యక్తిని సంప్రదించడానికి ప్రయత్నించాడు కాని కాంటాక్ట్ నంబర్ల ద్వారా అతనిని సంప్రదించలేకపోయాడు. ఈ తరుణంలో ఆ వ్యాపారి తాను మోసపోయానని గ్రహించాడు. పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.ఈ ఆన్‌లైన్ మోసాలు కొత్త కాదు. అనుపమ్ ఖేర్, రిమీ సేన్ వంటి నటులు కూడా ఆన్‌లైన్ మోసం ద్వారా తమ డబ్బును పోగొట్టుకున్నారు. ఇది ఏ రూపంలోనైనా రావచ్చు. అలాంటి స్కామ్‌లను నివారించడానికి మొదటి, సులభమైన మార్గం ఏమిటంటే, ఎవరైనా మీకు తక్కువ రిస్క్ లేకుండా అధిక రాబడిని వాగ్దానం చేస్తే వారి మాటలను అనుమానించాలి. తెలియని వ్యక్తి సలహాతో ఎప్పుడూ పెట్టుబడి పెట్టకండి. ఏదైనా ఫండ్‌లకు కట్టుబడి ఉండే ముందు ఏదైనా పెట్టుబడి అవకాశాలపై సమగ్ర పరిశోధన చేయండి. ఒప్పందంలోని నిష్క్రమణ నిబంధనలను ఎల్లప్పుడూ . వీలైతే వారి కార్యాలయాలను సందర్శించడం ద్వారా సంస్థ జవాబుదారీతనాన్ని నిర్ధారించండి. పెట్టుబడి పథకాన్ని దాని సమీక్షల ద్వారా పరిశీలించడానికి ప్రయత్నించండి.మీరు మీ వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారాన్ని తెలియని వెబ్‌సైట్‌లు లేదా వ్యక్తులతో పంచుకోకూడదు. మోసగాళ్లు విస్తృతంగా ఉపయోగించే మోసాలలో ఓటీపీ స్కామ్‌లు ఒకటి. మీరు అనవసరమైన లింక్‌లు, ఇతర పాప్-అప్ టెక్స్ట్‌లను ఎప్పుడూ తెరవకూడదు.

# జగన్ కాపాడకుంటే పిన్నెల్లి పాపాల పుట్ట ఎప్పుడో పగిలేది

## రౌడీలకు రోజులు చెల్లాయనడానికి పిన్నెల్లి అరెస్టే సంకేతం- ప్రత్తిపాటి

పల్నాడులో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పెంచి పోషించింది, ఇంతకాలం కాపాడింది మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డే అన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం మారడంతోనే రాష్ట్రంలో రౌడీమూకలకు కాలం చెల్లిందనడానికి పిన్నెల్లి అరెస్టుతో సరైన సంకేతం పంపినట్లైందన్నారాయన. ప్రజలందర్నీ భయం గుప్పిట్లోకి నెట్టి, ఆ భయమే పెట్టుబడిగా వేలకోట్లు సంపాదించుకుని, ఎంతోమంది తెలుగుదేశం పార్టీ వారి రక్తం కళ్లచూసినా రాక్షసుడు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అని ధ్వజమెత్తారు ప్రత్తిపాటి. మూడున్నర దశాబ్దాలుగా ఉమ్మడి గుంటూరు జిల్లా రాజకీయాలను చూస్తున్న తనకే గత అయిదేళ్లుగా మాచర్ల నియోజకవర్గంలో నెలకొన్న దారుణ పరిస్థితులు భీతి కలిగించాయన్నారు. అంతగా నియోజకవర్గాన్ని భ్రష్టుపట్టించిన ప్రజాప్రతినిధిని చరిత్రలో చూడలేదన్నారు ప్రత్తిపాటి. శుక్రవారం చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడారు. మాచర్ల కేంద్రంగా పిన్నెల్లి నిర్మించిన నేరసామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెకలించడానికి ఇక సమయం ఆసన్నమైందన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు దెబ్బతో పల్నాడు ప్రాంత వైకాపా నేతలతో పాటు ఇంతకాలం జగన్ అండ తో చెలరేగిపోయిన రౌడీలందర్నీ వణుకు మొదలైందన్నారు ప్రత్తిపాటి. వెయ్యి గొడ్లను తిన్న రాబందు కూడా ఒక్క గాలివానతో కొట్టుకుని పోక తప్పదని, అలానే ప్రభంజనం లాంటి విజయంతో రాష్ట్రంలో కొలువుదీరిన ప్రజాప్రభుత్వంతో పిన్నెల్లి మాఫియా ఆటకట్టిందని ఆయన చుర కలు వేశారు. పరారీలో ఉన్న పిన్నెల్లి సోదరు వెంకటరామిరెడ్డి, వాళ్ల చేతుల్లో ఆయుధాల్లా పని చేసిన చేసిన తురకా కిషోర్ ముఠానూ సాధ్యమైనంత త్వరగా పట్టుకోవాలని, పల్నాడులో పూర్తి స్థాయి ప్రశాంత పరిస్థితులు నెలకొల్పడంతో అదే కీలకమని ప్రత్తిపాటి సూచించారు. నిజానికి పిన్నెల్లి అయిదేళ్లుగా ఎన్నో నేరాలు, ఘోరాలు చేసినా బీసీ నాయకుడు తోట


చంద్రయ్య హత్య రోజు నుంచే పిన్నెల్లి రాజకీయ పతనం ప్రారంభమైందన్నారు ప్రత్తిపాటి. అసలు ఇలాంటివ్యక్తికి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉండడానికే ఏమాత్రం అర్హతలేదన్నారు. బాధితులపైనే ఎదురుకేసులు పెట్టించి దోచుకున్న పిన్నెల్లి ముఠా వేళ్లు కత్తిరింపుతోనే ప్రశాంత పల్నాడు సాధ్యమని, ఇంతకా లం అతడి దురాగతాలకు అండగా నిలిచిన పోలీసు సిబ్బందిపైనా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు ఉన్నతాధికారులను కోరారు ప్రత్తిపాటి పుల్లారావు.

# అర్హులైన వారందరికీ ఒకటవ తారీఖున పింఛన్ల పంపిణీ

## పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి- ఎంపిడిఒ

– కౌతాళం జిల్లాఅధికారులు ఆదేశాల మేరకు 1న ఎన్టిఆర్ భరోసా పింఛను పంపిణీ చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపిడిఒ రఘునాథ్ గుప్తా తెలిపారు. గురువారం పాత్రికేయులు సమావేశం లో వృద్ధులు వితంతువులు, వికలాంగులు, హిజ్రాలు, డయాలసిస్ పింఛనుదారులకు 1న ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు అందించడానికి అధికార యంత్రాంగాన్ని సిద్ధం చేశామన్నారు. మండలంలో 30 పంచాయతీల్లోని 8,719 పింఛనుదారులకు, మొత్తం రూ.5,96,78,000 అందిస్తామని తెలిపారు. సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఉదయం 6 గంటలకు పింఛను పంపిణీ చేయాలని సూచించారు. పింఛన్లు పంపిణీ చేసే సిబ్బంది ఈనెల 29న పింఛను డబ్బులను బ్యాంకు ద్వారా విత్ డ్రా చేసి సిద్ధంగా ఉండాలని ఆదేశించినట్లు ఆయన సూచించారు.

# నేడు జాతీయ గణాంక దినోత్సవం




గణాంక, ఆర్థిక ప్రణాళిక రంగాలలో ప్రొఫెసర్ (స్వర్గీయ) ప్రశాంత చంద్ర మహలనోబిస్ చేసిన విశేష సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 29వ తేదీని ఆయన జయంతికి అనుబంధంగా జాతీయ స్థాయిలో జరుపుకోవలసిన ప్రత్యేక దినాలుగా "గణాంక దినోత్సవం"గా ప్రకటించింది. సామాజిక-ఆర్థిక ప్రణాళిక మరియు విధాన రూపకల్పనలో గణాంకశాస్త్రం యొక్క పాత్ర మరియు ప్రాముఖ్యత గురించి ప్రొఫెసర్ (స్వర్గీయ) మహలనోబిస్ నుండి ప్రేరణ పొందడానికి ప్రత్యేకించి యువతరంలో ప్రజా అవగాహన కల్పించడం ఈ దినోత్సవం లక్ష్యం.. 'భారతీయ గణాంకాల పితామహుడు' ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహలనోబిస్ జూన్ 29, 1893 న పశ్చిమ బెంగాల్ లోని కలకత్తా (ఇప్పుడు కోల్‌కతా) లో జన్మించారు. అతను స్వతంత్ర భారతదేశం యొక్క మొదటి ప్రణాళికా సంఘంలో కీలక సభ్యుడు మరియు పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత. మొదటి జాతీయ గణాంక దినోత్సవం జూన్ 29, 2006 న పాటించబడింది. ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహలనోబిస్ జయంతిని పురస్కరించుకుని గణాంకాలు, పథకాల అమలు మంత్రిత్వ శాఖ ఈ దినోత్సవం నిర్వహిస్తుంది. 29 జూన్ 2015న భారతదేశంలో సామాజిక అభివృద్ధి నేపథ్యంతో 9వ జాతీయ గణాంకాల దినోత్సవం నిర్వహించారు. మహలనోబిస్ ఒక భారతీయ బెంగాలీ శాస్త్రవేత్త, అప్లైడ్ గణాంక శాస్త్రవేత్త. అతని గణాంక కొలత కోసం ఉత్తమ మహలనోబిస్ దూరం గుర్తించదగినది. బహుళ కోణాలలో కొలతల ఆధారంగా ఒక బిందువు మరియు పంపిణీ మధ్య దూరాన్ని కనుగొనడానికి సూత్రం ఉపయోగించబడుతుంది. ఇది క్లస్టర్ విశ్లేషణ మరియు వర్గీకరణ రంగంలో విస్తృతంగా ఉపయోగించబడుతుంది. సమగ్ర సామాజిక-ఆర్థిక గణాంకాలను అందించే లక్ష్యంతో, పిసి మహలనోబిస్ 1950 లో జాతీయ నమూనా సర్వేను స్థాపించారు. దేశంలో గణాంక కార్యకలాపాలను సమన్వయం చేయడానికి కేంద్ర గణాంక సంస్థను కూడా ఏర్పాటు చేశారు. అతని ప్రధాన రచనలలో కొన్ని, పెద్ద ఎత్తున నమూనా సర్వేలను నిర్వహించడానికి పద్ధతుల పరిచయం. యాదృచ్ఛిక నమూనా పద్ధతులను ఉపయోగించడం ద్వారా ఎకరాలు మరియు పంట దిగుబడిని లెక్కించిన ఘనత ఆయనది. పిసి మహలనోబిస్ ఒక గణాంక పద్ధతిని కూడా రూపొందించారు, ఇది వివిధ సమూహాల ప్రజల సామాజిక-ఆర్థిక పరిస్థితిని పోల్చడానికి ఉపయోగపడుతుంది. పిసి మహలనోబిస్ వరద నియంత్రణ ప్రణాళికకు గణాంకాలను వర్తింపజేయడంలో ముందున్నారు.

# ఆ హింసపై జేపీ నడ్డాకు నివేదిక సమర్పించిన బీజేపీ నిజనిర్ధారణ బృందం



న్యూఢిల్లీ: పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఆ రాష్ట్రంలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై అధ్యయనం చేసేందుకు.. బీజేపీ నియమించిన ఈజీఇబి-టతినిటతినిణ బివజీఏ (నిజనిర్ధారణ బృందం) తన నివేదికను సమర్పించింది. శుక్రవారం మధ్యాహ్నం ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు ఈ టీమ్ తమ నివేదికను అందజేసింది.అసెంబ్లీ ఎన్నికలు ముగియగానే బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య పరస్పర దాడులు చోటుచేసుకున్నాయి. ఈ దాడులకు మీరే కారణమంటే, మీరే కారణమంటూ రెండు పార్టీలు పరస్పర ఆరోపణలు గుప్పించుకున్నాయి. ఈ క్రమంలో బీజేపీ హైకమాండ్ ఆ హింసాత్మక ఘటనలపై అధ్యయనం కోసం కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్ నేతృత్వంలో నిజనిర్ధారణ బృందాన్ని నియమించింది. పనిపూర్తిచేసిన బృందం ఇవాళ పార్టీకి తన నివేదికను సమర్పించింది.

# కూతురు వెంటపడొద్దని మందలింపు

## కక్షపెంచుకుని అమ్మాయి తండ్రిని హతమార్చిన దుండగుడు

## కేసునమోదు చేసి దుండగుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

విజయవాడ,జూన్28: విజయవాడలో దారుణం చోటుచేసుకుంది. కూతురు వెంట పడొద్దని.. మందలించిన పాపానికి ఓ వ్యక్తి ఆ అమ్మాయి తండ్రిని కడతేర్చాడు. తన ప్రేమకు అడ్డొస్తున్నాడని రగిలిపోయాడు. ప్రేమికురాలి తండ్రిపై ఆగ్రహం పెంచుకున్న ఆ దుర్మార్గుడు.. ఆయన కోసం కాపు కాచాడు. రాత్రివేళ ఎదురుపడగానే వాగ్వాదానికి దిగాడు. అంతే మాట మాట పెరిగింది. తన చేతిలో ఉన్న కత్తి తీశాడు. అత్యంత దారుణంగా హత్య చేశాడు. తన తండ్రిని చంపొద్దని కూతురు వేడుకుంటున్నా ఆగకుండా అత్యంత క్రూరంగా నరికి చంపాడు.. ఈ దారుణ ఘటన విజయవాడలోని బృందావన్ కాలనీలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం.. వానీపురంలోని చెరువు సెంటర్‌కు చెందిన కె.శ్రీరామచందప్రసాద్ (56) బృందావన్ కాలనీలో కిరాణా షాపు నిర్వహిస్తున్నాడు. నిత్యం భవానీపురం నుంచి రాకపోకలు సాగిస్తున్నాడు. ఆయన కుమార్తె దార్శిని ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. విద్యాధరపురానికి చెందిన గడ్డం శివమణికంఠ విజ్ఞాన్ విహార్ స్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. మణికంఠకు ఇన్‌స్టాలో దార్శినితో పరిచయం ఏర్పడింది. నాలుగేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం తెలిసిన శ్రీరామచందప్రసాద్ కుమార్తెను హెచ్చరించాడు. బాగా చదువుకుని జీవితంలో స్థిరపడాలన్నాడు. తన కుమార్తె జోలికి రావద్దని మణికంఠను హెచ్చరించాడు. దీంతో కొద్దిరోజులుగా దార్శిని అతడిని పక్కనపెట్టింది. పెళ్లి చేసుకోవాలని మణికంఠ చేసిన ప్రతిపాదనను తిరస్కరించింది.

# ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి.....

**ఈవో పి ఆర్ డి శ్రీనివాస శర్మ.**

**వాటర్ ట్యాంకులను పరిశీలిస్తున్న ఈవో పి ఆర్ డి .**




నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండలంలోని ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని ఈవోపీఆర్డీ శ్రీనివాస శర్మ తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని చిత్రేనిపల్లి సచివాలయ పరిధిలోని హరినగరం, ముకుందాపురం, చిత్రేనిపల్లి గ్రామాలలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఆదిలక్ష్మి, శివ కృష్ణ గ్రామాలలో ఉన్న త్రాగునీటి సరఫరా ట్యాంకులను క్లోరినేషన్ చేయించి శుభ్రంగా కడిగించారన్నారు. అలాగే త్రాగునీటి సరఫరా ట్యాంకుల చుట్టూ పేరుకుపోయిన ముళ్ళ చెట్లను తొలగించి శుభ్రం చేయించామన్నారు. పైపులు లీకేజీ ఉంటే వాటిని వెంటనే మరమ్మతులు చేయించామన్నారు . త్రాగునీటిని కలుషితం కాకుండా పరిశుభ్రంగా ప్రజలకు అందించారన్నారు. మురికి నీరు ఉన్నచోట దోమలు వృద్ధి చెందకుండా బ్లీజింగ్ పౌడర్ వేస్ట్ ఆయిల్ కిరోసిన్ చెల్లించామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహయ్య, సవరం నాగ ముని సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవో ఆర్ డి కాలిక్ భాషా సేవలు మరవలేనివి



శ్రీ ప్రస్థానం-గడివేముల:-జూన్ 29:- ఈవో ఆర్ డి కాలిక్ భాషా సేవలు మరువలేనివని గడివేముల మండల ఉపాధ్యక్షులు కాలునాయక్ అన్నారు. గడివేముల మండలం ఎంపీడీవో ఆఫీస్ లో ఏడేళ్లుగా విధులు నిర్వహిస్తూ ఈనెల 30న పదవి విరమణ పొందుతున్న ఈవో ఆర్ డి కాలిక్ బాషా ను మండలం ఉపాధ్యక్షులు కాలు నాయక్ సన్మానించారు. ఈ సందర్భంగా కాలునాయక్ మాట్లాడుతూ కాలిక్ భాష నిబద్ధతతో విధులు నిర్వర్తించారని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. కుటుంబసభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామ నాయకులు ,ఉద్యోగస్తులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన కలెక్టర్ కు అభినందనలు.



కర్నూలు జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన పి .రంజిత్ భాష ఐ.ఏ.ఎస్ గారిని లయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ పి. వెంకటేశ్వర్లు , లయన్స్ అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తదితర లయన్స్ మెంబర్లు కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. రంజిత్ భాష మాట్లాడుతూ లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి సహకరిస్తానన్నారు.

# జార్ఖండ్ మాజీ సిఎం హేమంత్‌కు ఊరట

**బెయిల్ మంజూరు చేసిన రాష్ట్ర హైకోర్టు**

రాంచి,జూన్28: ఝూర్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కి భారీ ఊరట లభించింది. ల్యాండ్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన హేమంత్‌కు ఝూర్ఖండ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ ఏడాది ఇదే కేసులో జనవరి 31న సోరెన్ అరెస్ట్ అయ్యారు. 8.36 ఎకరాల ల్యాండ్ కొనుగోలు విషయంలో అవకతవకలు ఈడీ తేల్చి చెప్పింది. ఈ కేసులో ఆరోపణలు వచ్చిన వెంటనే ఆయన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆ తరవాత చంపై సోరెన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ కేసుపై విచారణ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే హైకోర్టు బెయిల్ ఇచ్చింది. పెండింగ్ కేసులు ఏమీ లేకపోవడం వల్ల ఆయన జైలు నుంచి విడుదలయ్యేందుకు లైన్ క్లియర్ అయింది. ల్యాండ్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ భాను ప్రతాప్ ప్రసాద్‌నీ ఇప్పటికే అరెస్ట్ చేశారు. 2023లో ఈ స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్స్‌ని తారుమారు చేశారు. ఆయనను అరెస్ట్ చేసిన తరవాత డాక్యుమెంట్స్‌ని స్వాధీనం చేసుకున్నారు. హేమంత్ సోరెన్ 8.36 ఎకరాల ల్యాండ్‌ని అక్రమంగా కొనుగోలు చేసినట్టు తేలింది. ఈ వ్యవహారంలో భాను ప్రతాప్ సహకరించాడు. ఇప్పటికే ఈడీ మరి కొన్ని కేసులనూ విచారిస్తోంది.

# ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజల సహకారంతో కర్నూలు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా

**రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక ను అమలు చేస్తాం**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, జూన్ 28ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజల సహకారంతో కర్నూలు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఉదయం 10.15 గంటలకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మత పెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించి కలెక్టర్ గారిని ఆశీర్వదించారు.. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ ఈరోజు కర్నూలు జిల్లా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కర్నూలు జిల్లా తనకు సొంత జిల్లా లాగా అని, తన స్వస్థలం నందికొట్కూరు నియోజకవర్గం అని, తన విద్యాభ్యాసం కొంతవరకు ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే జరిగిందన్నారు... దాదాపు 20 సంవత్సరాల కిందట ఉద్యోగ రీత్యా కర్నూలు జిల్లాను విడిచి వెళ్లడం జరిగిందని, మరల 20 సంవత్సరాల తర్వాత జిల్లా కలెక్టర్ గా సొంత జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు... ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజల సహకారంతో జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని అమలు చేస్తానని, జిల్లా ప్రజలందరికీ మేలు చేకూరే విధంగా జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరఫున తీసుకోవాల్సిన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు..తదనంతరం నూతన కలెక్టర్ కు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా అధికారులు, తదితరులు పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు.

# ఏపీ లోక్ సభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, నంద్యాల తొలి మహిళా ఎంపీగా ప్రమాణం చేసిన బై రెడ్డి శబరి అక్కకు అభినందనలు :కొట్టె మల్లికార్జున బిజెపి యువనాయకులు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో నంద్యాల జిల్లా టిడిపి బిజెపి జనసేన కూటమి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి నంద్యాల తొలి మహిళా ఎంపీగా లక్ష 11 వేలకు పైగా భారీ మెజారిటీతో బై రెడ్డి శబరి అక్క విజయం సాధించడం జరిగింది. బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ద్వారా ఎన్నికైన 21 ఎంపీ అభ్యర్థుల్లో కేవలం ఇద్దరే మహిళలు ఉన్నారు. అందులో ఒకరు బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి అమ్మ, ఇంకొకరు శబరి అక్క. టిడిపి నుండి గెలుపొందిన 16 ఎంపీ అభ్యర్థుల్లో ఓకె ఒక మహిళ ఎంపీ శబరి అక్కను ఇటీవలే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లోకసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను.18 వ లోక్ సభ ఎన్నికలలో ఎంపిక అయిన అభ్యర్థులను ప్రొటెం స్పీకర్ భర్తుహరి ప్రమాణం చేపించారు.72 సంవత్సరాల నంద్యాల లోక్ సభ చరిత్రలో 39 యేళ్ళ వయస్సులోనే నంద్యాల తొలి మహిళా ఎంపీ గా గెలిచి చరిత్ర సృష్టించిన బై రెడ్డి శబరి అక్క ఢిల్లీ పార్లమెంట్ భవన్ లో



ఈశ్వరుడి సాక్షిగా తెలుగులో ప్రమాణం చేయడం పట్ల తెలుగు వాడిగా, రాయలసీమ బిడ్డగా గర్వపడుతున్నాను.భారతదేశంలో నంద్యాల జిల్లాకు ప్రత్యేక స్థానం కలదు. భారత రాజ్యాంగంలోనే కీలక పదవులు అయిన రాష్ట్రపతిగా పని చేసిన నీలం సంజీవరెడ్డి,ప్రధానమంత్రిగా పని చేసిన పీవీ నరసింహారావు, అలాగే అయిదు సార్లు నంద్యాల ఎంపీగా గెలుపొంది కేంద్ర మంత్రి వర్యులుగా, కర్ణాటక, ఒడిషా రాష్ట్రాలకు గవర్నర్ గా పని చేసిన పెండెకంటి సుబ్బయ్య లాంటి ప్రముఖులు నంద్యాల నుండి ఎంపీగా గెలుపొంది దేశానికి, ప్రజలకు సేవ చేసిన వాళ్ళే... అలాంటి ప్రముఖుల జాబితాలో తొలి మహిళా ఎంపీగా గెలిచి చరిత్ర సృష్టించడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి 18 వ లోక్ సభ టిడిపి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా ఎంపిక అవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాను. రాబోయే రోజుల్లో మహిళా కోటాలో కేంద్రమంత్రి వర్యులు అవుతారు అనే నమ్మకం ఉందని బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో పేర్కొన్నారు

# విద్యా వ్యవస్థకు రోల్ మోడల్ పెద్ద తాడేపల్లి గురుకులం

**పెద్ద తాడేపల్లి గురుకుల పాఠశాల స్టూడెంట్స్ కిట్ల పంపిణీలో ఎమ్మెల్యే బొలిశెట్టి**

తాడేపల్లిగూడెం,విద్యా వ్యవస్థకు తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల రోల్డ్ మోడల్ గా నిలుస్తుందని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని పెద్ద తాడేపల్లి గురుకుల పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించి విద్యార్థులకు స్టూడెంట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాన్ని ఒక ఉద్యోగంగా కాకుండా మన బాధ్యతగా తీసుకొని విద్యార్థులను తీర్చిదిద్దిన తీరు ను బొలిశెట్టి ప్రశంసించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రాజారావు బృందం చేసిన కృషి వల్ల ఎన్నో గిన్నిస్ రికార్డులు సాధించడంతోపాటు దేశంలోనే అత్యున్నత స్కాట్లాండ్ బ్యాండ్ తయారుచేసి దేశం మొత్తం మన రాష్ట్రం వైపు తిరిగి చూసేలా చేశారని ప్రశంసించారు. ఇలాంటి పాఠశాలలను ఉపాధ్యాయులను మిగిలిన పాఠశాలల ఉపాధ్యాయుల ఆదర్శంగా తీసుకుని ఇదే విధంగా మిగిలిన పాఠశాలను తెచ్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. కార్పొరేట్ స్థాయిలో విశేష సేవలు అందిస్తున్న గురుకుల పాఠశాల బృందాన్ని ఈ సందర్భంగా ఆయన అభినందించారు . 2017, 2022 , 23, 24 సంవత్సరాల్లో గురుకుల విద్యార్థులకు పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు 500 మార్కులు దాటిన విద్యార్థుల 30 మంది ఉండడం ఈ పాఠశాల పనితీరుకు నిదర్శనం అన్నారు. ఇలాంటి పాఠశాలలను నాయకులు కూడా దత్తత తీసుకుని వారికి ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత మనపై ఉందని పోలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రాజారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ గా ఉన్న సమయంలో కడకట్లలో తమకు ఇచ్చిన ప్రోత్సాహంతోనే విద్యార్థులను ఇలా తీర్చిదిద్దేందుకు అవకాశం లభించింది అన్నారు. ముందుగా పెద్ద తాడేపల్లి సచివాలయం వద్ద సర్పంచ్ పోతుల అన్నవరం, మాజీ ఎంపీటీసీ పసుమర్తి చందుల ఆధ్వర్యంలో యువతకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ ఎస్ శర్మ, ఎంఈఓ లు వి హనుమ, పిఎంకె జ్యోతి, జనసేన మండలాధ్యక్షుడు అడపా ప్రసాద్, నాయకులు పై బోయిన రఘు, పుల్లా బాబి, సజ్జ సుబ్రహ్మణ్యం, మద్దిపాటి ధర్మేంద్ర, సచివాలయం ఉద్యోగులు, ఉమ్మడి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు

**అంగన్వాడీ కేంద్రాన్ని పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్.**

నంద్యాల, జూన్ 28గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు కల్పిస్తున్న పనులు నాణ్యతగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు నీటి యాజమాన్య సంస్థ అధికారులు ఆదేశించారు.శుక్రవారం పాణ్యం మండలం కౌలూరు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద కేసీ కెనాల్ లో పూడికతీత పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ కె. శ్రీనివాసులు మాట్లాడుతూ కౌలురు గ్రామంలో మేజర్ కెనాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పూడికతీత పనులు నాణ్యతగా ఉండాలని ఆదేశించారు. గ్రామంలో 71 మంది కూలీలు పూడికతీత పనులలో పాల్గొన్నారని డ్వామా పిడి కలెక్టర్ కు నివేదించారు. గ్రామంలో 245 జాబ్ కార్డులు ఉండగా 234 మందికి పనులు కల్పించామన్నారు. గత మూడు నెలలుగా కూలీల సరాసరి రేటు 260 రూపాయలు ఉండగా ప్రస్తుత మాసం నందు 280 రూపాయల కూలీలతో పనులు చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ కుటుంబాలలో 128 మందికి జాబ్ కార్డులు ఉండగా 106 కుటుంబాలకు పనులు కల్పించామన్నారు. మేజర్ కెనాలలో 3.34 లక్షల నిధులతో ప్రారంభించిన పూడికతీత పనులు జూన్ రెండో వారం నుంచి పనులు చేస్తున్నట్లు కలెక్టర్ కు తెలిపారు. సంబంధిత పనులను కలెక్టర్ పర్యవేక్షిస్తూ నాణ్యంగా రైతులకు ఉపయోగపడేలా పనులు చేయాలని సూచించారు. కూలీల సరాసరి రేటు పెరిగేలా పనులు చేయించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డ్వామా పిడి రామచంద్రారెడ్డి, ఎపిడి బాలాజీ నాయక్, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, ఏపీవో విజయరాణి ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట పాల్గొన్నారు.అనంతరం కౌలురు గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పర్యవేక్షించారు. కేంద్రంలోని హాజరు అయిన విద్యార్థులు, హాజరు పట్టిని ఇతర రిజిస్టర్లను పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. బరువు తక్కువగా ఉన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం పోషకాహార పదార్థాలను క్రమం తప్పకుండా ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు. సంపూర్ణ పోషణ అభియాన్ పథకం కింద గర్భిణీ స్త్రీలకు పోషక ఆహార కిట్లు, ఫోలిక్ ఆసిడ్ టాబ్లెట్లను పంపిణీ చేయాలన్నారు. స్త్రీ సంక్షేమ శాఖ పిడి నిర్మల, నంద్యాల సిడిపిఓ తదితరులు పాల్గొన్నారు.

# శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం...



వర్ధంతి మరియు జయంతి వారోత్సవాలలో భాగంగా అమ్మకు వందనం కార్యక్రమం...చకొట్టె మల్లికార్జున బిజెపి యువ నాయకులు భారతీయ జనతా పార్టీ కోసం,ప్రజా సంక్షేమం కోసం కృషి చేసిన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి, జయంతి వారోత్సవాల్లో భాగంగా అమ్మకు వందనం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని దేశమంతా నిర్వహించనున్నారు.బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఒకటే జెండా, ఒకటే రాజ్యాంగం మాత్రమే ఉండాలని అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గారితో జమ్మూ కాశ్మీర్ విషయంలో విభేదించి వివాదాస్పదంగా మరణించిన బిజెపి పెద్దలు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలను గుర్తు చేసుకుంటూ వర్ధంతి మొదలుకొని జయంతి వేడుకలు వరకు వారోత్సవాల్లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రములో బిజెపి కార్యకర్త గా, యువ నాయకులుగా పాల్గొనడం జరిగింది. నీరు, చెట్టు , ప్రకృతి కూడా అమ్మ వంటిదే. తల్లి లాంటి ప్రకృతిని పూజించే ఆచారం, సంస్కృతి యొక్క లక్షణం హిందూ ధర్మం యొక్క గొప్పతనం. ప్రపంచంలో తల్లిని మించిన దైవం ,ప్రకృతిని మించిన సంపద లేదు. పిల్లలను కంటికి రెప్పలా కాపాడే తల్లి వలే ప్రకృతి కూడా మనల్ని సంరక్షిస్తుంది. వర్షాలు సకాలంలో పడటమే కాకుండా, వాతావరణ సమతౌల్యం పెరిగి, పర్యావరణం అభివృద్ధి చెందుతుంది. కుటుంబానికి అమ్మ ఎలానో ప్రకృతికి కూడా తల్లి లాంటివి మొక్కలు కావున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి పర్యావరణాన్ని రక్షించండి వృక్షో రక్షతి రక్షితః అని పేర్కొన్నారు. అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా మార్పు కోసం ఎదురుచూడడం కంటే మనతోనే మార్పు మొదలు అయితే కొందరిలోనైనా మార్పు వస్తుంది అని పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ, పెద్ద ఎత్తున యువతీ యువకులు మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టి ప్రకృతిని, పక్షులను, జంతువులను కాపాడే బాధ్యతను తీసుకోవాలని బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో పేర్కొనడం జరిగింది.

# టీటీడీలో విజిలెన్స్ తనిఖీలు

తిరుపతి,టీటీడీలో స్టేట్ విజిలెన్స్ విభాగం అధికారుల తనిఖీలు కలకలం రేపాయి. గత రెండురోజులుగా పలు విభాగాల్లో విజిలెన్స్ సోదాలు జరుగుతున్ఆనయి. గత ప్రభుత్వ హయంలో పాలకమండళ్లు ఇంజినీరింగ్ పనులకు వేల కోట్ల

రూపాయల నిధులు కేటాయించాయి. ఆయా - ఇంజినీరింగ్ పనుల్లో భారీగా అవినీతి జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. శ్రీవారి దర్శనం టికెట్ల కేటాయింపు, శ్రీవాణి ట్రస్టులో అక్రమాలపై ఫిర్యాదులు వచ్చాయి. - గత ఐదేళ్లలో టీటీడీలో జరిగిన అవినీతి, అక్రమాలపై సాక్ష్యాధారాలు విజిలెన్స్ అధికారులు సేకరిస్తున్నట్లు సమాచారం

# బెజవాడలో దారుణం...

**ప్రేమ కాదన్నాడని... ప్రియురాలి తండ్రి హత్య**

విజయవాడ, జూన్ 28, (న్యూస్ పల్స్) విజయవాడలోని బృందావన్ కాలనీలో జరిగిన హత్య జిల్లానో షేక్ చేస్తోంది. ప్రేమకు అడ్డుగా ఉన్నాడన యువతి తండ్రిని అత్యంత పాశవికంగా చేసిన హత్య రాజధాని ప్రాంతంలోనే హాట్‌టాపిక్‌గా మారింది.బృందావన్ కాలనీ చెరువు సెంటర్‌కు చెందిన కె.శ్రీరామచంద్రప్రసాద్ కిరాణాదుకాణం నడుపుతున్నాడు. ఆయనకు ఓ కుమార్తె ఉంది. ఆమె పేరు దార్శని. ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతోంది. విద్యాధరపురానికి చెందిన గడ్డం శివమణికంఠ ఓ ప్రైవేట్ స్కూల్‌లో పీఈటీగా పని చేస్తున్నాడు. వీళ్లిద్దరికి ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది హత్యకు దారి తీసింది. నాలుగేళ్ల క్రితం మణికంఠకు, దార్శని ఇన్‌స్టాలో పరిచయమైంది. ఆ పరిచయం ప్రేమగా మారింది. మణికంఠతో కుమార్తె తిరుగుతుందని తెలుసుకున్న కె.శ్రీరామచంద్రప్రసాద్ బాధపడ్డాడు. కుమార్తెను పిలిచి బుద్ధిగా చదువుకోవాలని ఇప్పుడున్న ఆకర్ష తర్వాత ఉండదని హితబోధ చేశాడు. కుమార్తెకు హితబోధన చేసిన కె.శ్రీరామచంద్రప్రసాద్ మణికంఠను పిలిచి అవే మాటలు చెప్పాడు. తన బిడ్డతో తిరగొద్దని సర్ది చెప్పాడు. అది జరిగిన తర్వాత దార్శని మణికంఠతో మాట్లాడటం మానేసింది. అయినా మణికంఠ ఆమె వెంట పడటం మానలేదు. పెళ్లి చేసుకోవాలంటూ ఒత్తిడి చేస్తూ వచ్చాడు. మణికంఠ ప్రవర్తనతో విసిగిపోయిన కె.శ్రీరామచంద్రప్రసాద్ ఫ్యామిలీ వాళ్ల ఇంట్లో పంచాయితీ పెట్టింది. కొంత మంది పెద్ద మనుషులను తీసుకెళ్లి తన బిడ్డ జోలికి రావద్దని చెప్పాలని మణికంఠ తల్లికి చెప్పారు. అసలు విషయం తెలుసుకున్న ఆ ఫ్యామిలీ షాక్‌కి గురైంది. అప్పటి నుంచి ఆ ఫ్యామిలీలో దీనిపైనే రోజూ గొడవలు జరుగుతూనే ఉన్నాయి. దార్శనిని దూరం చేయడంతో శ్రీరామచంద్రప్రసాద్‌పై మణికంఠ కసి పెంచుకున్నాడు. దీనికి తోడు ఇంట్లో విషయం చెప్పి తిట్టించడంతో మరింత కోపం రెట్టింపు అయింది. ఈ గొడవతోనే తన తల్లి ఇంటి నుంచి వెళ్లిపోయింది.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757